ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ తో కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీ వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 02-11 -2025
సంపుటి: 27 సంచిక: 195
Sunday 02- 11- 2025
Vol.No 27 Issue No .195
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in



## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ,నవంబర్1: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

- కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



మిగతా 2లో..

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

హైదరాబాద్,నవంబరు1: తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమి





షనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...



హైదరాబాద్,నవంబరు1: ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం
- ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్

హైదరాబాద్,నవంబర్ 1 : అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు.



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్

మిగతా 2లో..

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

- దేశానికి గౌరవం తెచ్చిన ఘనత నాది
- నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్



హైదరాబాద్,నవంబర్1 : కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి

మిగతా 2లో..

## కెటిఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

- ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి
- అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం
- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

హైదరాబాద్,నవంబర్ 1: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజు రోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందిం చారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ



అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 1 : ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి..

మిగతా 2లో..

## దేశ బలోపేతానికి యమువతదే బాధ్యత

- వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు



కడప,నవంబర్ 1 :నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యా ర్థులతో ఆయన కాసేపు

మిగతా 2లో..

## కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

- మానవమేధస్సుకు అది సరితుగేది కానేకాదు
- సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు
- రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు
- అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ

అమరావతి,నవంబర్ 1 : కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా



పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలి పోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు.

మిగతా 2లో..

## ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

- 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహణ
- ఉత్సవాల నిర్వహణకు మంత్రులతో కమిటీ
- సిఎం చంద్రబాబు వెల్లడి

సత్యసాయి జిల్లా,నవంబర్ 1 :సత్యసాయి శతజయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో తన దగ్గర మాట తీసుకున్నారని గుర్తుచేశారు. ఎల్ అండ్ టీ ద్వారా తాను గతంలో ఆ పనులు చేయించానని... కానీ ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆ పనులని ఎందుకు నిలిపేశారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ఈ నెల13వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ వైభవంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ప్రకటించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో ఓ కమిటీ వేశామని తెలిపారు. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల



కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ.. గుజరాత్ రాష్ట్రంలో గడచిన 25 ఏళ్లుగా అధికారంలో ఉందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. ఏపీలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా

మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి..

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని



సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు.

పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్ 1 : పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

## కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమానకరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## కెటిఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామ్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷–డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్య్రం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను నియంత్రించటం కష్టమైందన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

# దేశ బలోపేతానికి యమువతదే బాధ్యత

ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటిం చడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శనివారం) సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటిం చారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. చిత్తూరు మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో నిన్ననే కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారు తప్పించు కోలేరనడానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. అతి దారుణంగా మేయర్ కార్యాలయంలోనే ఆ దంపతుల్ని హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో తాము అభివృద్ధి చేసిన వాటిని గత పాలకులు విధ్వంసం చేశారన్న ÷ర్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ వచ్చి వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చేసిన పనులని విధ్వంసం చేస్తే.. మళ్లీ వాటినే పునరుద్ధరించటం చాలా కష్టతరం అవుతుందని వెల్లడించారు. ప్రజలంతా ఆలోచించి తమ ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేవాలయ భూముల సంరక్షణ.. రేవంత్ సర్కారు కొత్త బిల్లు




హైదరాబాద్ బ్యూరోచీఫ్, సెప్టెంబర్ 1( విజన్ ఆంధ్ర ): తెలంగాణ దేవాదాయ భూముల రక్షణకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ఎండోమెంట్ యాక్ట్, 1987 చాప్టర్ XI సవరణకు కసరత్తు చేస్తోంది. సెక్షన్స్ 83, 84 తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ మేరకు బిల్లు ప్రవేశపెట్టనుంది. ట్రిబ్యునల్, కోర్టు కేసులతో దర్జాగా వేల ఎకరాలు కబ్జా చేస్తున్న వాళ్ల ఆటకట్టించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపట్టింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వందల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని వీటన్నింటిని పరిరక్షించాలని ప్రభుత్వం చూస్తోంది. కబ్జాకోరల్లో చిక్కుకున్న వేల కోట్ల విలువైన దేవాదాయ భూములు రక్షించేందుకు నడుంబిగించింది. దేవాలయ, చారిటబుల్ సంస్థలకు చెందిన భూములు, భవనాల్ని ఎవరు ఆక్రమించినా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది.

ఎండోమెంట్ అధికారులు, అవసరమైతే పోలీసు, హైడ్రా సాయంతో ఆక్రమణలు తొలగించాలని ప్రభుత్వం భావిస్తోంది..

## ఆధార్ సవరణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఆధార్ సవరణకు సంబంధించి ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ క్యాంపులను విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తలమడుగు, తాంసి, బీంపూర్, బోరజ్, జైనథ్, సాత్నాల మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీ నుంచి జిల్లాలో ఆధార్ సవరణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థుల ఆధార్ వివరాల్లో తప్పుడు సమాచారం ఉన్నచో, వాటిని సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ముందుగానే విద్యార్థుల ఆధార్ వివరాలను పరిశీలించి, సవరణ అవసరమైతే ఆ వివరాలను శిబిరం కు తీసుకురావాలని ఆదేశించారు. క్యాంపులు నిర్వహించబోయే పాఠశాలల్లో అవసరమైన అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో స్రవంతి, డిపిఓ రమేష్, ఈ డి ఎం రవి, అధికారులు రఘు, రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు.

ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు.

ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని




ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు..

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఒకరోజు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మహాసభ



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): రాజ్యాధికారం ద్వారానే వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు న్యాయవాది, మణికొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నవంబర్ 1 శనివారం నాడు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద షెడ్యూల్ (9) ద్వారా 42% బీసీల రిజర్వేషన్ల సాధనకై ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణకు, మహసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏ ఏ సంతోష్ కుమార్, సామాజిక న్యాయ గ్రామీణాభివృద్ధి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యులు, గడేకర్ల (గద్వాల) సత్యనారాయణ, బిళ్లకంటి రవికాంత్, సప్పిడి శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులు కొత్తపల్లి శ్రీకాంత్, రాష్ట్ర మున్నూరుకాపు యువక మండలి పూర్వ ప్రధాన కార్యదర్శి కైలాస నాగేష్ తదితరులు సంఘీభావం తెలిపారు. మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ప్రసంగించారు.

# రేవంత్ రెడ్డి అలవాట్లు అందరికి ఉండవు: తలసాని ఫైర్

హైదరాబాద్ బ్యూరోచీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): రేవంత్ రెడ్డి అలవాట్లు అందరికి ఉండవని, ప్రజలను భయపెడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాన్ యాదవ్ హెచ్చరించారు.తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులతో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకపోతే పథకాలు ఆగుతాయని అన్నారని.. ప్రజలను రేవంత్ రెడ్డి భయపెడుతున్నారా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఆగితే పోరాటం ఎలా చేయాలో తమకు తెలుసు అని చెప్పారు. అసెంబ్లీని ఏ విధంగా స్తంభింపచేయాలో కూడా తెలుసు అని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడకుండా పనిచేసే ఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. ఆయన చివరి వరకు ప్రజల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ తొక్కిసలాటలో చనిపోయిన భక్తులకు మాజీ మంత్రి సంతాపం తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఎక్కడ తిరిగారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 44 వేల కోట్లు హైదరాబాద్ నగరంలో ఖర్చు పెట్టామని.. కాంగ్రెస్ కేవలం రూ. 4,600 కోట్లు మాత్రమే ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు అయినా కట్టారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారా? లేక వేరే దేశంలో ఉన్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డిని ఎక్కడ కట్టేయాలని ఫైర్ అయ్యారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత 4 వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చిందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి పాలనపై చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్టీఆర్‌కు మాగంటి గోపీనాథ్ వీరాభిమాని అని.. ఎన్టీఆర్‌తో కలిసి మాగంటి గోపీనాథ్ తిరిగారని గుర్తు చేశారు. కమ్మ సామాజికవర్గం ఓట్ల కోసం ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడారని చెప్పారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడటం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అన్నపూర్ణ అంటే కేసీఆర్ కుటుంబం పేరు కాదు కదా.. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశానికి రెండవ రాజధాని నగరం స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. ప్రభుత్వాన్ని సర్కస్ కంపెనీలా నడిపిస్తున్నారని ఫైర్ అయ్యారు. భయంతోనే అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారని దుయ్యబట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో రూ. 4 వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో సీఎం చూపించాలని డిమాండ్ చేశారు..

# సంపాదకీయం

## తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్ధం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్లు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# ప్రజలను మోసం చేసే పార్టీకి కాదు

### ప్రజల సంక్షేమానికై పనిచేసే బీజేపీ పార్టీని గెలిపించండి
### గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి






శేరిలింగంపల్లి.నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా ఈ రోజు షేక్‌పేట్ డివిజన్‌లోని ద్వారక నగర్ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ గచ్చిబౌలి డివిజన్‌ల నాయకులు స్థానిక నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పన్నెండేళ్లుగా ఇరు పార్టీలను నమ్మి ప్రజలు ఓటు వేసినా, నాయకులు మాత్రమే సంపన్నులై సుఖంగా ఉన్నారని, కానీ జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి, అభివృద్ధి చేయగలిగే మోదీ పాలనను జూబ్లీహిల్స్‌కు అందించేందుకు బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ప్రజలతో మమేకమవుతూ సాగిన పాదయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను,జూబ్లీహిల్స్ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ నిజమైన అభివృద్ధి సాధించాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, సేవాభావంతో పనిచేసే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. బీజేపీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని గంగాధర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించిందని, అదే మార్గంలో తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలంటే ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, దయాకర్, వరలక్ష్మి ధీరజ్, ఉదయ లక్ష్మీ,రంజిత్ పూరి, సుమన్, శేఖర్, శ్యామ్ యాదవ్, సామ్రాట్ గౌడ్, దుర్గా రామ్, గోపాల్, రాహుల్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ తదితర స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టికెట్ బుక్ చేసి క్యాన్సల్ చేస్తూ రూ.3 కోట్లు కాజేశారు..

## ట్రావెల్ కంపెనీని ముంచిన కేటుగాళ్లు..

**సాఫ్ట్ వేర్ బగ్ ను అవకాశంగా మలుచుకుని ఘరానా మోసం**
**బుక్ చేసిన సెకన్ల వ్యవధిలో క్యాన్సల్..**
**ఖాతాలో డబ్బు కట్ కాకున్నా ట్రావెల్ కంపెనీ నుంచి రిఫండ్**
**ఐదుగురిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు**



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): సైబర్ నేరస్తులు రోజురోజుకూ మోసాల్లో ఆరితేరుతున్నారు. కొత్తకొత్త మోసాలతో జనాలను నిండా ముంచేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘరానా మోసం ఒకటి హైదరాబాద్ లో బయటపడింది.

ఓ ట్రావెల్ కంపెనీ వెబ్ సైట్ లో చిన్న లోపాన్ని గుర్తించిన కేటుగాళ్లు దానిని అవకాశంగా మలుచుకుని సదరు కంపెనీ డిజిటల్ వాలెట్ లోని సొమ్ములో నుంచి రూ.3 కోట్లను కొట్టేశారు. అమ్మిన టికెట్లకు వచ్చిన ఆదాయానికి అస్సలు పొంతనే లేదని నిర్వాహకులు అంతర్గతంగా ఆడిట్ నిర్వహించగా ఈ మోసం బయటపడింది.దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు జరిపిన సైబరాబాద్ పోలీసులు ఈ మోసానికి పాల్పడిన చెన్నుపాటి శివన్నారాయణ, కడలి నారాయణస్వామి, అనుగుల రాజ్‌కుమార్, జడ్డ బ్రహ్మయ్య, పెరిచెర్ల వర్మను అదుపులోకి తీసుకున్నారు.

మోసం జరిగిందిలా..

ఓ ప్రముఖ ట్రావెల్ కంపెనీ సైట్ లో సైబర్ నేరస్తులు లాగిన్ అయి డిజిటల్ వాలెట్‌లో డబ్బు జమ చేశారు. ఆపై టికెట్ బుక్ చేసి క్షణాల వ్యవధిలోనే రద్దు చేసేవారు. దీంతో టికెట్ బుకింగ్ కు సంబంధించి కస్టమర్ ఖాతాలో నుంచి డబ్బు కట్ అయ్యేది కాదు. అయితే, టికెట్ రద్దు చేసిన మెసేజ్ తో పాటు ఆ టికెట్ సొమ్ము కూడా కస్టమర్ ఖాతాలో జమయ్యేది. ఈ ఏడాది మే నుంచి జులై వరకు.. 3 నెలల్లో ట్రావెల్ కంపెనీ డిజిటల్ వాలెట్ నుంచి ఏకంగా 3 కోట్లకు పైగా నగదు కాజేశారు. ఈ మోసంలో సదరు ట్రావెల్ సంస్థ ఏజెంట్ల హస్తం కూడా ఉందని పోలీసుల దర్యాప్తులో తేలింది..

# ప్రపంచంలోనే నాలుగో ప్లేస్ లో హైదరాబాద్..



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరం ఖ్యాతి ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం దేశంలోనే మేజర్ టెక్నాలజీ హబ్ గా దినదినాభివృద్ధి చెందుతోంది.ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 తాజాగా విడుదల చేసిన లిస్టులో హైదరాబాద్ నగరం నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో కర్ణాటక రాజధాని బెంగళూరు తొలి స్థానంలో ఉంది. వియత్నాంలోని హో చి మిన్ సిటీ ఉంది. మూడో స్థానంలో దేశ రాజధాని దిల్లీ ఉంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఆసియా ఖండం ముందంజలో ఉన్నట్లు సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 స్పష్టం చేసింది. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఏఏ నగరాలు సమర్థవంతమైన అభివృద్ధిని సాధిస్తాయని నివేదిక అంచనా వేసింది. ఎకానమీ, జనాభా, వ్యక్తిగత సంపద.. తదితర అంశాలను పేరామీటర్స్ గా తీసుకుని వాటిని క్రోడీకరించి రిపోర్టును తయారు చేసినట్లు సావిల్స్ గ్రోత్ స్పష్టం చేసింది.సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 తో కలిపి సావిల్స్ రిసైలెంట్ సిటీస్ ఇండెక్స్ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా 230 నగరాల్లో అధ్యయనం చేసింది. వచ్చే పదేళ్లలో ఏఏ నగరాలు అభివృద్ధిలో పోటీపడుతున్నాయో అంచనా వేశారు. ఈ రిపోర్టు ప్రకారం ఫాస్టెస్ట్ డెవలపింగ్ సిటీస్ లోని టాప్ 15 లో 14 నగరాలు ఆసియా ఖండంలోనే ఉన్నట్లు స్పష్టం చేసింది. ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో దాదాపు 90 శాతం పట్టణాభివృద్ధి పెరుగుతోందని రిపోర్టు పేర్కొంది.మరోవైపు యూనైటెడ్ నేషన్స్ అంచనా ప్రకారం 68 శాతం ప్రపంచ జనాభా 2050 నాటికి నగరాల్లో జీవిస్తుందని అంచనా వేసింది. హైదరాబాద్ లో టెక్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 రిపోర్టు పేర్కొంది. హైదరాబాద్ లో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, రియల్ ఎస్టేట్.. తదితర రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపింది. హైదరాబాద్, బెంగళూరు ఐటీ రంగంలో అగ్రగామిగా దూసుకెళ్తున్నట్లు రిపోర్టు ప్రచురించింది. ఈ లిస్టులో బెంగళూరు టాప్ ప్లేస్ లో దూసుకెళ్తున్నట్లు పేర్కొంది.

# “అపరాజిత “ కథా సంపుటి ఆవిష్కరణ..



హైదరాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 01: ప్రముఖ రచయిత్రి గొర్తి వాణి శ్రీనివాస్ రచించిన పదహారు కథల “అపరాజిత “ కథా సంపుటిని శనివారం సికింద్రాబాద్ తాజ్ మహల్ హోటల్ లో ఘనంగా ఆవిష్కరించారు. జాతీయ రచయితల దినోత్సవం పురస్కరించుకొని పలువురు కవులు, రచయితలు, బంధుమిత్రుల సమక్షంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పుస్తక ఆవిష్కరణ జరిగింది. మహిళ సాధికారత దిశలో పలు అంశాలలో స్త్రీ ఏ విధంగా విజేతగా నిలుస్తుందో చాటి చెప్పే కథల సమాహారమే ఈ అపరాజిత కథా తరంగిణి అని పలువురు వక్తలు ప్రశంసించారు. సంపుటి ప్రాధాన్యత, సమీక్ష ను ప్రముఖ రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు వివరించారు. కథా సంపుటిలోని ఒక్కొక్క కథ భిన్నమైన ఇతివృత్తం, కథనంతో పాఠకులను ఏకబిగిన చదివిస్తూ, ఆలోచన, మార్పుకు నాంది పలుకుతుందన్నారు. మహిళల ఆత్మగౌరవం, ఆత్మాభిమానం, ఆత్మస్థైర్యం, మనోధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతీకలతో కథాంశాలు ఉన్నాయని, అన్ని వయసుల మహిళలందరూ విధిగా ఈ కథలను చదవాలని, మహిళల సంక్షేమం కోసం ఆలోచించే ప్రతి పురుషుడు ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. ఈ సంపుటిని ఆంగ్లంలో అనువాదం చేసి అంతర్జాతీయంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన బాధ్యత సాహితీ అభిమానుల పై ఉందన్నారు. తన రచనల ద్వారా అనేక పురస్కారాలు, బహుమతులు పొందుతూ మంచి మార్పుకు కృషి చేస్తున్న రచయిత్రి వాణి ని పలువురు అభినందించారు. పలు జోనర్లలో వందలాది కథలను రచించిన రచయిత్రి సాహితీ ప్రస్థానాన్ని తెలిపారు. స్త్రీవాద రచనలతో పాటు సామాజిక స్పృహ, బాధ్యతతో రచనలు చేస్తున్న రచయిత్రి వాణి ఎందరో రచయితలకు ఆదర్శమన్నారు. రచయిత్రి వాణి మాట్లాడుతూ ఈ కథలు మహిళా లోకానికి ఎంతో ఉపయుక్తమవుతాయని, తన రచనల ద్వారా సమాజంలో మంచి మార్పును తీసుకు రావడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ రిటైర్డ్ అధికారి మేడిచర్ల వేంకట సుబ్రహ్మణ్యం, లక్ష్మీ శ్యామలాదేవి, రచయితలు మంత్రిప్రగడ శ్రీనివాసరావు, విరించి, హరనాథ్, గొర్తి శ్రీనివాస్, భాగవతుల భారతి, భాగవతుల శ్రీనివాస్, గొర్తి రాంప్రసాద్, గొర్తి రవిప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గౌరవ దివాస్

### మహావీరుల త్యాగాలను స్మరించుకోవాలి
### బ్రిటిష్ వారిని ఎదిరించిన ధీశాలి బిర్సా ముండా



చిత్తూరు, నవంబరు 01 ( విజన్ ఆంధ్ర ) : జాతీయ గౌరవ దివాస్ శనివారం ఘనంగా జరిగింది. బిర్సా ముండా జయంతి, మరియు ఇతర గిరిజన స్వాతంత్ర సమరయోధుల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాలు నందు, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో, జాతీయ గౌరవ దివాస్” చిత్తూరు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. బిర్సా ముండా, శ్రీ అల్లూరి సీతారామరాజు, శ్రీ గాము ఘంటం దొర, శ్రీ గాము మల్లు దొర, బోనంగి పాండు పడల్, శ్రీ కుడుముల పెద్దబయ్యన్న, శ్రీహనుమంతప్ప చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు. చిన్న వయస్సు నుంచే బ్రిటీష్ పాలకులు, భూస్వాముల దోపిడీపై పోరాటం చేశారని చెప్పారు. “మన భూములు, మన జీవనం మన చేతుల్లోనే ఉండాలి” అని నిర్ణయించుకున్నారని తెలిపారు. బిర్సా ముండా ఆయుధాలను కాకుండా నమ్మకాన్ని, ఆత్మస్థైర్యాన్ని, ఆయుధాలుగా చేసుకున్నారని చెప్పారు. బిర్సా ముండాను ప్రజలు ప్రేమతో “ధర్తీ ఆభా” అని పిలిచేవారని తెలిపారు. బిర్సా ముండా ఆశయాలు, స్ఫూర్తిని తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు బిర్సా ముండా ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాన్ని వారి స్పూర్తితో యువత ధృడ సంకల్పంతో, పట్టుదలతో, కటపడే తత్వంతో ముందుకు సాగాలని కోరారు. వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గిరిజన స్వాభిమాన స్వాభీ మాన ఉత్సవాలు -2025 జన్ జాతీయ గౌరవ్ దివాస్ ఈరోజు నుండి నవంబర్ నెల 15 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. బిర్సా ముండావారి సేవలను గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయన జయంతి రోజును జన్ జాతీయ గౌరవ దివాస్ గా ప్రకటించిందని తెలియజేశారు. అందుకే నేడు దేశవ్యాప్తంగా ఆదివాసీల, గిరిజనులు ఆత్మగౌరవ వేడుకలనుజరుపుకుంటున్నారని వివరించారు. రాష్ట్రంలో గిరిజన కుటుంబాలు 7 శాతం ఉన్నారని. చిత్తూరు జిల్లాలో గిరిజన జనాభా సుమారు 60 వేల నుంచి 70 వేల వరకు ఉండొచ్చునని తెలిపారు గిరిజనులు ప్రతి ఒక్కరు చదువుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఎస్సీ ,ఎస్టీ, మానిటరింగ్ కమిటీ సభ్యులు వీ. రాజ్ కుమార్, దేవరాజులు, శంకర్ మాదిగ, ధన శేఖర్, శేషాద్రి, మునుస్వామి, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాష, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర మాజీ ఎంపీటీసీ,...



నిర్మల్ సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): లక్ష్మణచాంద మండలం పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న తెలిపారు. భూమన్నతో పాటు మరో 50 మంది యువకులు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు గారు మాట్లాడుతూ “రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి పేద కుటుంబం వరకు పార్టీ పథకాలను చేరవేయాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందని, ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చి పేదవాడి పక్షాన నిలుస్తుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు పెన్షన్ పెంపు, రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ధనుకులే కాదు పేదవారు కూడా ఆత్మగౌరంతో సన్నబియ్యం తినాలని ఉచిత సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల కళ్లలో ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ్రు నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ డైరెక్టర్ గుర్రాల లింగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్, పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్ జర్నలిజాన్ని సహించేది లేదు





మధిర,నవంబర్01( విజన్ ఆంధ్ర ): ప్రజలను అధికారులను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చట్టపరమైన చర్యలను తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొంగర మురళి, మిరియాల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ అన్నారు. శనివారం స్థానిక భవాని హొటల్లో ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై స్పందించి వార్తలు రాసేవారికి అండగా ఉంటామన్నారు. ప్రజలను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ పై ఉందని వారు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఈనెల 9వ తారీఖున మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం,రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి వేములకొండ రాము,దుబాసి రాజేష్, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, తలారి రమేష్, కటికల శ్యామ్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వి. రామారావు, చావా నరేష్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

## పొంగులేటి, మాల్‌రెడ్డి రామ్‌రెడ్డితో కలిసి జనం మధ్యకెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున స్టార్ క్యాంపెయినర్‌గా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్‌రెడ్డి రామ్‌రెడ్డి తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శనివారం ప్రజల్లోకి వెళ్లి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచార పత్రాలను పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రచారం వేగం పుంజుకోవడంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

## ఎన్టీఆర్ భరోసా పింక్షన్ లను పంపిణీ చేసిన జి. షణ్ముగం



చిత్తూరు, నవంబర్ 01 (విజన్ఆంధ్ర) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో.. చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం చిత్తూరు 37వ డివిజన్ లో వృద్ధులకు.. వితంతువులకు..వికలాంగులకు 37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ జి . షణ్ముగం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింక్షన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 14 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ పన్నాల



ఉప్పల్,నవంబర్ 01(విజన్ ఆంధ్ర ):మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడా కాలనీలో 14 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ పక్కన ఉన్నటువంటి డ్రైనేజి పైపు లైన్ సమస్య పరిష్కారం కొరకు మరియు ఎన్ ఎఫ్ సి నుండి వస్తున్న కలుషిత వ్యర్థ జలాలు పరిష్కారం కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యేని కాలనీ వాసులు కోరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధించిన రైల్వే ఎన్ ఎఫ్ సి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీ వాసులు వంగేటి సంజీవ రెడ్డి, పెద్ది సంజీవ రెడ్డి, బాల్ రెడ్డి, నరేష్, అంజిరెడ్డి, స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్, నాగరం బాబు, అల్లాడి కృష్ణ యాదవ్, చిన్న దుర్గయ్య, నాగేందర్, దీపక్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఏబీవీపీ నిరసన



ఖమ్మం ఆర్ సి, నవంబర్ 1( విజన్ ఆంధ్ర ): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న విధానాన్ని ఖండిస్తూ, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రణిత్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం ఇచ్చే బిక్షలు కావు, అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కులు. మధ్య తరగతి, పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడానికి ఈ నిధులు ప్రాణాధారాలు. కానీ ప్రభుత్వం నెలల తరబడి ఆలస్యం చేయడం వలన వేలాది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారుఅని విమర్శించారు. ప్రణిత్ హెచ్చరిస్తూ ప్రభుత్వం తక్షణమే 8,500 కోట్ల స్కాలర్‌షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాజం ఆందోళన తుఫాన్‌గా మారుతుంది. విద్యార్థుల హక్కుల కోసం ఏబీవీపీ వెనుకడుగు వేయదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కార్తీక్, ఉపాధ్యక్షుడు అజయ్, సంయుక్త కార్యదర్శి దీపక్, మధు, రాజ్‌కుమార్ తదితర కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లోని మద్దతు ధర

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అదనపు కలెక్టర్ రెవెన్యూ



వనపర్తి నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం కొత్తకోట మండల పరిధిలోని కానాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలియజేశారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, డి సి ఓ రాణి ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## శిశువిక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల పై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 1(విజన్ ఆంధ్ర): ఆడబిడ్డను కాపాడుకోవడంలో భాగంగా జిల్లాలో శిశువిక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల పై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్ సి ఓ లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లాలో ఎక్కడ శిశు విక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు, హాస్టల్ విద్యార్థులపై లైంగిక దాడులు వంటివి జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా శిశు విజరయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. జిల్లాలో ఇటీవల శిశువిక్రయాలు , బాల్య విద్యార్థులపై లైంగిక దాడులు,బాల్యవివాహాలు, తదితర సంఘటనల నేపథ్యంలో,శనివారం ఆమె తన చాంబర్లో సంక్షేమ అధికారులు, ఆర్సిఓలతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి చెందిన సమాజంలో ఇంకా శిశు విక్రయాలు, బాలికలపై లైంగిక దాడుల వంటివి జరగడం సిగ్గుచేటని అన్నారు. అన్ని శాఖలు ఈ విశయాలపై క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, బిడ్డలను కన్న ఏ తల్లి దండ్రులు శిశువులను అమ్మడం ,దత్తత ఇవ్వడం వంటివి చేయకుండా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టాలు కఠినంగా ఉంటాయన్న విషయం మర్చిపోవద్దని తెలిపారు. సిడిపిఓలు వారి పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లల కోసం ప్రత్యేకించి బేటి బచావో, బేటి పడావో వంటి కార్యక్రమాలు ఉన్నాయని తెలియజేయాలని ,అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలలో ఈ విషయాలపై విస్తృత చర్చ నిర్వహించాలన్నారు. జిల్లాలోని దేవరకొండ, పెద్దవూర, తదితర ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ విషయం పై సి డి పి ఓ లు మరింత అప్రమత్తంగా ఉండి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. దేవరకొండ, నేరేడు గోమ్ము ,చందంపేట, పెద్దవూర, అడవిదేవులపల్లి వంటి మండలాలలో శిశువిక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు వంటివి జరగకుండా అవగాహన కల్పించాలని, ఇందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అంతేకాక వాల్ పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, చిన్న చిన్న వీడియోల ద్వారా సమాజంలోని అందరికీ చైతన్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేవారం సి డి పి ఓ లు, సూపర్వైజర్లతో ఈ విషయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలలో అన్ని పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూళ్లను తిరిగి ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని ఆదేశించారు.జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉప వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమం అతివాద మిత మాదాల నుంచి బయటపడాలి

## సిపిఐ (ఎం ) మాస్ లైన్




ఖమ్మం నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): భారతదేశంలో అశేష ప్రజానీకం అనేక సమస్యలుతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రజా సమస్యల పరిష్కారం చేసి సమానత్వం,సోషలిజాన్ని స్థాపించే లక్ష్యంతో పని చేయవలసిన కమ్యూనిస్టు పార్టీలు అతివాద మితవాదాలతో అవకాశవాదాల ధోరణికి గురైతు ప్రజల విశ్వాసం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని,అశేష ప్రజానీకానికి అండగా ఉండేందుకు అతివాద మితవాదాల నుండి నుండి కమ్యూనిస్టులు బయటపడి ప్రజాపంథ మార్గంలో పోరాటాల నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ లిఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ శిరోమణి పిలుపునిచ్చారు.శనివారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అమరవీరుల సంతాప సభలో వారు మాట్లాడుతూ 58 ఏళ్ల విప్లవోద్యమం వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక త్యాగాలు పోరాటాలు బలిదోనాలు కష్టనష్టాలకు ఎదుర్కొని కమ్యూనిస్టు ఉద్యమం దృఢంగా నిలబడుతుందని వారు అన్నారు, ఇన్నేళ్ల పోరాటంలో సాధించిన విజయాలు అమోఘమైన అని, సాధించాల్సింది ఇంకా ఎంతో మిగిలే ఉందని వారి సందర్భంగా అన్నారు. ప్రశ్నించేవాడు లేకుంటే సమాజం మరింత అదోగతి పాలవుతుందని ప్రజలకు కమ్యూనిస్టు ఉద్యమం మీద సరైన నమ్మకమే ఉన్నప్పటికీ మెజారిటీ కమ్యూనిస్టు పార్టీలు అటు అతివాదాలకు ఇటమిత వాదానికి గురై ప్రజలకు అండగా ఉండటంలో లైన్ తప్పుతున్నాయని వారన్నారు ప్రజల దైనందిన సమస్యలు పరిష్కారం కోసం భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఆత్మ గౌరవం కోసం అనేక ఉత్తమ ఉత్తమ కమ్యూనిస్టులు పోరాడాలని అమరుల పోరాడి చూపిన బాటలో మనందరం ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని తన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం ప్రతిపక్షాన్ని తిట్టుకుంటూ పబ్బం గడుపుతుందే తప్ప ప్రజలకు సేవ చేయటంలో తీవ్ర నిర్లక్ష్యం ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. తక్షణమే ఆరు గ్యారెంటీ ల పథకాలను అమలు చేసేందుకు ప్రయత్నం ప్రారంభించాలని వారి సందర్భంగా అన్నారు. కార్యక్రమానికి డివిజన్ నాయకులు భరత్ అధ్యక్ష వహించగా నాయకులు కే శ్రీనివాస్, శోభ తదితరులు ప్రసంగించగా లెనిన్ సత్తార్ చందు జాస్మిన్ సుధాకర్ నరసింహారావు శారద సుజాత లక్ష్మీబాయి రామారావు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబరు 01 విజన్ ఆంధ్ర : జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ధారూర్ జాతర8కు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అనుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీటి, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. జాతరలో సంబంధిత సౌకర్యాలను సూచించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో నరసింహులు, పోలీస్, అబ్కారీ, ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



నిర్మల్ నవంబర్ (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. నిర్ణిత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాటాడుతూ, రైతులకు వరి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలుగకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే, చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



పెనుబల్లి నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): పెనుబల్లి మండలం, చింత గూడెం, ముత్తగూడెం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి , డిఆర్డిఏ వారి ఆధ్వర్యంలో డిఆర్డిఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం " ను ప్రారంభించిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి .రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందు గానే అధికారులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని సూచించారు.సన్న రకం కు రైతులకు ప్రభుత్వ బోనస్ 500/- రూపాయలు అందిస్తుంది అని తెలిపారు. సన్న రకం క్వింటాకు 2,389/- రూపాయలు, దొడ్డు రకం క్వింటాకు 2,369/- రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, రాష్ట్ర మంత్రివర్యులు , తుమ్మల కి, పొంగులేటి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతులు..ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మరియు వేంసూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లో జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రెండు అంగన్వాడి కేంద్రాలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్,సీడీపీఓ మమత,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్, దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్, కోరే గంగమల్లు, క్యాదసు నవీన్, తొలిప్రేమ శ్రీనివాస్, పోతునుక మహేష్, ఆరుముల్ల పవన్, రామగిరి,రమేష్, స్వామి, ఖలీల్, రాజు,గంగాధర్, అధికారులు, నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### అదనపు కలెక్టర్ కెన్యా నాయక్

### బాధిత రైతుకు రూ.1.50 లక్ష చెక్కును అందజేత



వనపర్తి నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకుని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన రైతు ఆర్ చంద్రయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అదనపు కలెక్టర్ అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా, కోతకోట మండలం చెందిన ఆర్. చంద్రయ్య అనే రైతుకు సంబందించిన రైతు 25 మేకలు ఆగష్టు 7న, గులికల మందు తినడం వల్ల దురదృష్టవశాత్తు చనిపోగా, ఆయన ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నరన్నారు. రైతు వినతిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ తరపున రైతుకు రూ. 1.5 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ మంజూరు చేయించి చెక్కును అందజేసినట్లు తెలిపారు.

## పెంబి మండలం నాగపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



నిర్మల్ నవంబర్ 1 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అంతకు ముందు సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థులతో కథలు చదివిపించి, లెక్కలను చేయించారు.పూర్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడిలో చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక....

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం బ్యూరో నవంబర్ -1( విజన్ ఆంధ్ర ): క్షేత్రస్థాయి పరిస్థితి ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొంథా తుఫాన్ నష్టం నివేదిక తయారీపై సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా తుఫాన్ నష్టం అంచనా నివేదికలను తయారు చేయాలని, ఎక్కడ కూడా ఒక ఫిగర్ తప్పు ఉండటానికి వీలు లేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ వల్ల నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి పరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని అన్నారు. నష్టం అంచనా తయారీలలో ఎటువంటి అక్రమాలకు పాల్పడటానికి వీలు లేదని, పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, వీటిని క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని తప్పుడు నివేదికలు ఎక్కడైనా తెలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్




మహబూబాబాద్ నియోజకవర్గం, (విజన్ ఆంధ్ర): మొంథా తుఫాన్ నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అధిక మొత్తంలో వర్షపాతం నమోదు కావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయి నేడు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ వ్యవసాయ శాఖ అధికారితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా పంట నష్టం అంచనా వేయాలని ఆయన అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయాలి అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు.

## శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు



నిర్మల్ సెప్టెంబర్ 1(విజన్ఆంధ్రజిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున జరుగుతున్న ఏర్పాట్లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సామాజిక కార్యకర్తలతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు గారు మాట్లాడుతూ "ఈ నెల నవంబర్ 3వ తేదీ సోమవారం నుండి నవంబర్ 7వ తేదీ శుక్రవారం వరకు వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మండలంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నిర్మల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి కృపతో ఈ మహోత్సవం దిగ్విజయంగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను'' అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్-సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుల్లోజి నరసయ్య, మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి, దశరథ్, రాజేశ్వర్, అయిర నారాయణరెడ్డి, కురువ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఖాతాల్లోకే డబ్బులు!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ : ఎస్సీ, బీసీ, మైనార్టీ, EBC విద్యార్థులకు గుడ్ న్యూస్. ఇకపై నేరుగా వారి ఖాతాల్లోకే ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము జమ కానుంది. పెండింగ్ బకాయిలు ఉండటంతో కొన్ని కాలేజీలు విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అందిస్తున్న SC విద్యార్థుల తరహాలో మిగతా వారికీ అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ఏటా 12.5 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం రూ.2,600Cr వెచ్చిస్తోంది.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ నవంబర్ 1 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేతో కలిసి ఆస్ట్రోనామీ ల్యాబ్ ను, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ల్యాబ్ లో గల వస్తువులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులందరికీ మంచి విద్య అందుతుందని అన్నారు. మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరీక్ష ఫలితాలతో పాటు, అన్ని రంగాలలో ముందు నిలవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేలా జిల్లాలో పలు పాఠశాలల్లో ఆస్ట్రానమీ ల్యాబ్ లను ప్రారంభించామని అన్నారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి, వారి పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.



ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని వివరించారు. పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభించడంతోపాటు, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్, ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు అధిగమించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సామాజిక పరిజ్ఞానం పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందుకుగాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం జరిగిందని వివరించారు.

గత రెండేళ్లలో మస్కాపూర్ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశామని, అదనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు మౌలిక సదుపా యాలను కల్పించినట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా విశేష కృషి చేస్తున్న పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఐఐటి మద్రాస్ వారిచే 10 విభాగాల్లో 35 మంది విద్యార్థులు పాలుపంచుకొని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఎం శ్రీ కింద మంజూరైన 50 వేల రూపాయలతో సమకూర్చిన ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు.

పలువురు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధాలతో భర్తలను చంపుతున్న భార్యలు

## వనపర్తి లో ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య


## రోజురోజుకు పెరుగుతున్న అక్రమ సంబంధాల తో భర్తల మరణాలు



మృతుడు కురుమూర్తి



మృతుడి భార్య నాగమణి



ప్రియుడు నందిమల్ల శ్రీకాంత్

వనపర్తి నవంబరు 1( విజన్ ఆంధ్ర ప్రతినిధి) అక్రమ సంబంధాలతో భార్యలు భర్తలు చంపుతున్న సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భార్య భర్తను హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రంలో నివసిస్తున్న కురుమూర్తి 43" నాగమణి36సం " వీరికి 19 సంవత్సరాల క్రితం వివాహమైంది వీరికి ఒక బాబు ఒక పాప ఉన్నారు. అయితే వీరు జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ లో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని అందులో నివాసం ఉంటున్నారు. కాగా మెట్టుపల్లికి చెందిన ఆంజనేయులు ఒక సూపర్ మార్కెట్లో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తుండగా నాగమణి గృహిణిగా నివసిస్తుంది. సాఫీగా సాగిపోతున్న ఈ సంసారంలో నందిమల్ల శ్రీకాంత్ అనే వ్యక్తి "బైక్ మెకానిక్ నాగమణికి పరిచయమై గత మూడు సంవత్సరాలుగా అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఈ విషయం భర్త ఆంజనేయులుకు తెలియడంతో నాగమణి కి ఆంజనేయులు మధ్యలో రెండు మూడు సార్లు గొడవ జరిగిందని కాలనీవాసులు తెలిపారు. అయితే అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నఆంజనేయులు తొలగిస్తే అప్పుడు ఎవరు అడ్డు చెప్పేవారు ఉండరు అని అనుకున్న నాగమణి పథకం వేసింది. ఈ క్రమంలో పథకం ప్రకారం అక్టోబర్ 25 న ఇంట్లోనే భర్త నిద్రిస్తున్న సమయంలో ప్రియుడిని పిలిచి అంజనేయులును గొంతు నులిమి చంపారు. శవాన్ని ఎట్లా మాయం చేయాలో ఆలోచించి... ఒక కారును సెల్ఫ్ డ్రైవింగ్ గా అద్దెకు తీసుకొని వచ్చిన ప్రియుడు శ్రీకాంత్ ఇద్దరు కలిసి కారు డిక్కీలో డెడ్ బాడీ వేసుకొని శ్రీశైలం దిగువన నాగార్జునసాగర్ కు ప్రవహించే కృష్ణానది నీటిలో మృతదేహాన్ని పడేసి ఏమి తెలియనట్టుగా వచ్చి ఉన్నారు. అయితే ఆంజనేయులు సోదరి అయిన చిన్నమ్మ తన అన్న 5 రోజులుగా కనిపిస్తలేదు ఎక్కడికి వెళ్లాడని వదిన నాగమణిని ప్రశ్నించగా ఆమె సరి అయిన సమాధానం చెప్పకపోవడంతో ఆమె మాటలపై అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించి మా అన్న అక్టోబర్ 25 నుండి కనిపించడం లేదని 28 వ తేదీ పోలీసుల కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతుడి ఇంటి పక్కన ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా కారులోకి మృతదేహాన్ని ఎక్కిస్తున్నట్లు సీసీ టీవీ ఫుటేజ్ లో కనిపించింది మృతుడి భార్య నాగమణిని అదుపులోకి తీసుకొని వారి విధానంలో విచారించగా ప్రియుడు శ్రీకాంత్ పేరు చెప్పింది. వారిద్దరిని తమదైన శైలిలో విచారణ చేయగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకొని శ్రీశైలం డ్యాం లో మృతదేహాన్ని పడేశామని వారు చెప్పినట్టుగా సమాచారం ,అయితే ఈ విషయాన్ని స్థానిక ఎస్సై ని వివరణ కోరగా విచారణ జరుగుతుందని ఇద్దరిని అరెస్టు చేసిన మాట వాస్తవమే మృతదేహం కొరకు శ్రీశైలం వారిద్దరు తీసుకొని వెళ్లడం జరిగింది ఇన్వెస్టిగేషన్ పూర్తయిన తర్వాత పూర్తి సమాచారం తెలియజేస్తామని చెప్పడం జరిగింది..

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం..

### జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను



నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు.తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

# తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి


## అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ




ఖమ్మం, బ్యూరో నవంబర్ -1( విజన్ ఆంధ్ర ): నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలు నిర్ణీత నమూనాలో నవంబర్ 6 నాటికి అందించాలని, వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓ. క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష లో లిలిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు అందుబాటులో ఉన్న నిధులతో తాత్కాలిక మరమ్మత్తులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్.డి.ఆర్. ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. నిధులు ఎంత వరకు అవసరం అవుతాయో పక్కా సమాచారంతో వివరాలు అందించాలని అన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇర్రిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సరిత, ఎన్పిడిసిఎల్ డిఇ రామారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మర పట్టిన బియ్యాన్ని అందజేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01 విజన్ ఆంధ్ర : రైస్ మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్ (కస్టమ్‌మిల్డ్ రైస్)ను నవంబర్ 12 లోపు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఖరీఫ్‌కు సంబంధించిన సీఎంఆర్, బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ బ్యాంకు గ్యారంటీలతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీఎంఆర్ ను నవంబర్ 12 లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం అంచనాలకు అనుగుణంగా మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు సమకూర్చుకోవాలని తెలిపారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త, బాదాం శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట లైబ్రరీ ఎదుట నిరుద్యోగులు కార్డు ప్రదర్శన



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1- సిద్దిపేట జిల్లా గ్రంథాలయం వద్ద కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ప్రదర్శన చేసిన నిరుద్యోగ యువతి, యువకులు.- ఏడాది కి రెండు లక్షలు ఇస్తానన్న ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు ల మిగిలాయని ప్రదర్శన చేసిన నిరుద్యోగులు.- తెలంగాణ యువత కు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసిన నిరుద్యోగ యువత

# ముస్లిం కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనుదీప్





మధిర నవంబర్ 1 (విజన్ఆంధ్ర): మధిర పట్టణం ముస్లిం కాలనీలో వరద ప్రభావిత ప్రాంతాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీలో వరద ముంపు ప్రాంతాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తాలి, మల్లాది వాసు వరద ప్రాంతాన్ని కలెక్టర్‌కు చూపించి కాలనీవాసుల సమస్యలను వివరించారు.జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, నిడమనూరి వంశీకృష్ణ, షేక్ బాజీ, గౌసుద్దీన్, షేక్ జహంగీర్, మొండితోక సుధాకర్, సంపసాల రామకృష్ణ, ఎర్రగుంట రమేష్, యన్నం కోటేశ్వరరావు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సబ్జా ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కలెక్టర్కు సమస్యలను వివరించారు

## అంబేద్కర్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో 01 నవంబర్ : సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిహెచ్ సి లో శిక్షణ పొందుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ... మీకు కళాశాలలో నిర్దేశించిన అకడమిక్ మూల్యాంకనం ప్రకారం శిక్షణ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైనసేవలుఅందించేలా శిక్షణ పొందాలని తెలిపారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ లు రోజు అటెండర్ రిజిస్టర్ లో సంతకం పెట్టాకె ఫీల్డ్ కి వెళ్ళేలని మెడికల్ ఆఫీసర్ నుఆదేశించారు. ఆసుపత్రిలో స్టాఫ్ మరియు మౌలిక వసతులు కొరత ఉంటే డి ఎం అండ్ ఎచ్ ఓ సంప్రదించాలని, సమయ వేళలు పాటించాలని మెడిసిన్, పరికరాలు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు ఓపికగా వైద్యం చేయాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిహెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): హైదరాబాద్: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు జూబ్లీ హిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఎర్రగడ్డ సుల్తాన్ నగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి పేరు, ఫొటో ఉన్న ఓటరు గుర్తింపుకార్డు ప్రతులను నాయకులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్డుల పంపిణీని గుర్తించిన కాంగ్రెస్ నాయకులు బోరబండ ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీనిపై న్యాయస్థానం సూచన మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడు వెంకట్ యాదవ్, అతడి అనుచరులు దౌర్జన్యం చేశారన్న ఫిర్యాదును బోరబండ పోలీసులు కోర్టు పరిశీలనకు పంపించారు. కోర్టు సూచన ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టును మరో 8 వారలు గడువు కోరిన స్పీకర్



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రమే విచారించిన స్పీకర్. మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి 8 వారలు గడువు కోరిన స్పీకర్. సుప్రీంకోర్టులో ఇంకా అడ్మిట్ అవ్వని స్పీకర్ పిటిషన్ మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి, 3 నెలల సమయం వృథా చేశారని ఆరోపించిన బీఆర్ఎస్ పార్టీ దానం నాగేందర్, కడియం శ్రీహరిలను విచారించకుండా కావాలని సాకులు చెప్తున్నారని.. అదనపు గడువు ఇవ్వకుండా, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ..

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్ పి అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని అన్నారు.

# విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

## ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 1: సిద్దిపేట పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, గారు సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ డాగ్ స్క్వాడ్రిల్ ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికిబాగాఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి, విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకో వద్దు, మోటార్సైకిల్నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకులోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవనవిధానాన్నిఅవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలిస్ శాఖకిమంచిపేరుతీసుకురావాలన్నారు. సిబ్బందికిచేయవలసినవిధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్నఉన్నతాధికారులదృష్టికితీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సర్వేసుకు సంబంధించిన, వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజేష్, కార్తీక్, వరప్రసాద్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, మరియు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిద్దిపేట డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కేంద్రంలో అర్బన్ ఏరియాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో 01 నవంబర్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించమని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమఅవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలపగా వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యంతడవకుండా ఉంటుందని తేమశాతం వచ్చేవరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. ఈ రోజు 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని వరి క్లీనింగ్ చేసాక ఎక్కువ మంది లేబర్ నీ పెట్టుకొని గన్నీలలో నింపి ఈ రోజు రాత్రి వరకు లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందికి ఆదేశించారు. తేమ శాతం చెక్ చేశారు. సాయంత్రం వరకు ఆరబోస్తే తేమశాతం వస్తుందని వెంటనే క్లీనింగ్ చెయ్యాలని రైతుకి సూచించారు. సెంటర్ లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం రాగానే వెంటనే క్లీనింగ్ చేయించి గన్నీలలో నింపి లోడ్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందినీ ఆదేశించారు.

## తిరుగుబాటు చేస్తేనే న్యాయం జరుగుతుంది : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 1(విజన్ ఆంధ్ర): నల్గొండ జిల్లా నల్గొండ లోని ఆర్జాలభావి pacs కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను పరామర్శించిన మాజీ మంత్రి సూర్యపేట mla జగదీష్ రెడ్డి..మాజీ mla భూపాల్ రెడ్డి జగదీష్ రెడ్డి పాయింట్స్ జిల్లాలో ఎక్కడ చూసినా హృదయవిధారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో విలవిలలాడుతున్నారు రైతులు ప్రభుత్వం చేతకాని తనం ఓ వైపు, ప్రకృతి ప్రకోపం ఓ వైపు అన్నదాతలు బలైయ్యారు. జిల్లా మంత్రులు కమిషన్లు, సంపదన మీదనే దృష్టి సారించారు. విదేశీ టూర్ల ల్లో జల్సాలు చేస్తున్నారు. దోచుకోవడం మీదనే వారి దృష్టి అంతా..రైస్ మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు లంచాలు మింగి వారికి సాగిలపడ్డారు మంత్రులు ఫలితంగా మిల్లర్లు రైతులను పిక్కు తింటున్నారు. ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన డాన్యం కనబడుతుంది. పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కేసీఆర్ సర్ సీఎం గా వున్నప్పుడు నిబంధనలు అన్ని పక్కన పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని పత్తిని మొతం కొన్నాము.. మరి ఇప్పుడెమో ప్రభుత్వం రైతులను ఎడిపిస్తున్నది. యూరియా కొరతతో కొన్ని రోజులు ఏడిపించింది. ఇప్పుడు ధాన్యం కొనక ఎడిపిస్తున్నది. తుఫాన్ తో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలి. తడిసిన ధాన్యాన్ని కూడా షరతులు లేకుండా కొనాలి. లేకుంటే BRS పార్టీ తరఫున ప్రభుత్వం నీ నిలదీస్తం రైతులు కూడా బయటికి వచ్చి మంత్రులను MLA లను వెంటపడి నిలదీయాలి. ఎక్కడికక్కడ ప్రశ్నించాలి.

# ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

- పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 1(విజన్ ఆంధ్ర) : ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదని డిసిసి కార్యదర్శి సిరాజ్ ఖాద్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం మాజీ పర్సన్ ఇన్చార్జ్ గంజి ఆంజనేయులు చెప్పడం సరికాదని అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంజి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేను విమర్శిస్తూ మాట్లాడడం సబబు కాదన్నారు. ఒకవేళ మీకు ఏమైనా బాధ కలిగితే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేతో మాట్లాడాలి కాని ఇలా బహిరంగంగా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున రెండు పర్యాయాలు కౌన్సిలర్లుగా గెలిచిన మీరు సొంత ఆస్తులను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ లో చేరినప్పుడూ మీకు పార్టీ గుర్తుకు రాలేదా అని అన్నారు. కష్టకాలంలో పార్టీ ఉన్నప్పుడూ మీరు విడిచిపెట్టి పోయారని అన్నారు. ఏ నాయకుడైనా, కార్యకర్త అయినా పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో నాయకులు మైత్రి యాదయ్య, రామకృష్ణ, తిరుమల వెంకటేష్, నాచ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం నవంబర్ 15న మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కోర్టు ఆవరణలో, మహబూబాబాద్ మరియు తొర్రూరు కోర్టుల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ "సత్వర న్యాయం అందించడం, ప్రజల వివాదాలను సామరస్యంగా పరిష్కరించడం లక్ష్యంగా ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఏర్పాటు చేయబడిందని, మహబూబాబాద్ మరియు తొర్రూరు కోర్టులలో జరిగే ఈ కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న పలు కేసులను తక్షణమే పరిష్కరించుకునే అవకాశం లభిస్తుంది," అని పేర్కొన్నారు. "సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిమ్‌లు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులలో త్వరిత న్యాయం కోరేవారు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి," అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు. అదేవిధంగా, ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు కావాలంటే ఆయా కోర్టులలో గల జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శాలినీ షాకెల్లి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతీ మురారి,





అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణ తేజ్, మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తిరుపతి రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనంద్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ సందడి విద్యార్థుల ప్రతిభకు వేదిక

### నాచారం జాన్సన్ గ్రామర్ హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ప్రదర్శన



నాచారం,నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నాచారం జాన్సన్ గ్రామర్ హై స్కూల్ (సీబీఎస్ఈ)లో శనివారం సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఈ ప్రదర్శన నిలిచింది. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్‌ను ప్రదర్శించి తమ ప్రతిభను ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, శక్తి వనరుల వినియోగం, అంతరిక్ష పరిశోధన వంటి విభాగాల్లో ఆధునిక ఆవిష్కరణలను ప్రతిబింబించే ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, పరిశోధనా దృక్పథం, సైన్స్‌పై ఆసక్తి పెరుగుతుంది. భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న స్ఫూర్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర చైర్మన్ గా ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేమ్ సాగర్ రావు కు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర చైర్మన్ పదవి కట్టబెడుతూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వైఎస్ఆర్ తో సన్నిహిత సంబంధాలున్నాయి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధరా బాబులకు సన్నిహితు లుగా గుర్తింపు ఉంది. గత శాసనసభ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గంలో 65 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని భావించినప్పటికీ అవకాశం రాలేదు. మరోసారి మంత్రి వర్గ విస్తరణలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి కి మంత్రిపదవి రావడంతో పి ఎస్ ఆర్ కు మళ్ళీ నిరాశే ఎదురైంది. పిఎస్ఆర్ అసం తృప్తికి లోనైన ప్రతిసారి ఆయనను పార్టీ పెద్దలు బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ దఫా రాష్ట్ర కేబినెట్ మంత్రి హోదా కలిగిన పౌరసరఫరాల సంస్థ చైర్మన్ పదవి కల్పించారు. గతంలో ఇలాంటి పదవులు ఇచ్చేందుకు పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాత్రం ససేమిరా అనడంతో వెనక్కి వెళ్లిపోయింది. ఇప్పుడు ఆరోగ్యం బాగులేక కోయంబత్తూర్ లో చికిత్స పొందుతున్నారు. ఇంతలోనే మళ్ళీ క్యాబినెట్ హోదా కలిగిన మంత్రి పదవి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే స్వీకరిస్థారో లేదో చూడాలి మరి.

## కార్తీక మాసం పూజల్లో ఎమ్మెల్యే బండారి, స్థానిక కార్పొరేటర్ పన్నాల



ఉప్పల్, నవంబర్ 01(విజన్ ఆంధ్ర ):తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన కార్తీక వనసమారాధన, అభిషేకములు, కార్తీక దామోదరపూజ సహస్ర సువాసినీ పూజ, ఆత్మీయ సమ్మేళనములో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ దేవసేన,స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, రాచర్ల రవిచంద్ర శర్మచే పూజా కార్యక్రమములు – కొడ కండ్ల రాధాకృష్ణ శర్మ, మునిపల్లె శ్రీనివాస్, (అధ్యక్షులు )కె.వి. ఆర్.వి.భాస్కరమూర్తి ప్రధాన కార్యదర్శి ,యన్. రఘునందన్ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# దు:ఖ'మొంథా...

హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట కండ్లముందే కొట్టుకు పోయింది. రైతుల కన్నీటిధార కూడా ఆ ప్రవాహంలోనే కలిసిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తెలుగు రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపింది. వరితలలు కూలిపోయాయి, పత్తి మొలకలు చిత్తయ్యాయి. ఇది కొత్తేం కాదు. గతేడాది ఫెంగల్, అంతకు ముందు మిథిలి, ఆపై మిచాంగ్, అంఫన్ లాంటి వరుస తుఫాన్‌లు జనజీవనాన్ని స్తంభింపజేసినా, పంటలను నష్టపరిచినా ప్రభుత్వాలు మాత్రం గుణపాఠం నేర్చింది లేదు. ఫలితంగా వర్షాలు ఊహించని రీతిలో రైతుల్ని నిలువునా ముంచాయి. మౌలిక సదుపాయాల లేమి, తక్షణ చర్యల లోపంతో పాటు సర్కార్ చేష్టలూడిగినతనాన్ని తెటతెల్లం చేశాయి. రాష్ట్రంలో దాదాపు పద్నాలుగు జిల్లాలపై తుఫాన్ విరుచుకుపడింది. వరంగల్, సిద్దిపేట, ఖమ్మం,నల్లగొండ, జనగాం, సూర్యాపేట జిల్లాల్లో తీవ్రనష్టం కలిగించింది. వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పంటలను ముందు గానే సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఆరబోసిన ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పడం లాంటివి చేస్తే బాగుండేది. కానీ ఆ దిశగా అధికార యంత్రాంగం ముందుకు కదల్లేదు. దీంతో నాలుగున్నర లక్షల ఎకరాలకు పైగా పంటలకు, ధాన్యానికి నష్టం వాటిల్లినట్టు ప్రభుత్వ నివేదికల సారాంశం. దీని ప్రభావం సుమారు రెండున్నర లక్షల మంది రైతులపై పడింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమే. ప్రభుత్వ భాష్యం మాత్రం 'అధికారులు పరిశీలిస్తున్నారు' అనే చల్లని మాటలే. ఎకరాకు రూ.పదివేల నష్ట పరిహారం ప్రకటించి బాధను దాచేస్తే సరిపోతుందా? నీటిలో మునిగిపోయిన జీవితాలకు అది పరిహారమా? ఇది అన్యాయం, అవమానం కూడా. ఆరు నెలల కాయకష్టం, ఎరువుల కోసం ఎదురుచూపు, బీమా లేకపోవడం, మార్కెట్‌లో ధరల పతనం, ఇవన్నీ



కలిసి రైతుల్ని ఛిద్రం చేస్తే వారి జీవితాలు ఏమైపోవాలి? నిత్యం 'రైతే దేశానికి వెన్నెముక' అని చెప్పడం కాదు, వారి వెన్ను విరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కదా! సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి, కలెక్టర్ వరద ప్రాంతాల్ని సందర్శిస్తున్న సమయంలోనే ఓ మహిళా రైతు కొట్టుకు పోయిన ధాన్యాన్ని డ్రెయినేజీలో నుంచి తీస్తుండటం రైతుల దుస్థితిని తెలియజేస్తున్నది. 'కట్టమంతా వరదపాలైంది. మేమవ్వరికి చెప్పుకోవాలే? ఎట్టా బతకాలే?మాకు దిక్కెవరు సారూ' అంటూ మంత్రి, అధికారుల కాళ్ల మీద పడి బోరున విలిపించిన తీరు ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించింది. అయితే వ్యవసా యాధికారులు ధాన్యానికి పదిహేడు శాతం మ్యాచర్ వస్తేనే కొంటామని చెప్పడంతో రైతులు తమ వడ్లను పదిహేను రోజులుగా మార్కెట్ యార్డుల్లో ఆరబోస్తూ అక్కడే పడిగాపులు కాస్తున్నారు. వాతావరణం దృష్ట్యా కొనుగోలు చేయాలని అధికారులతో ఎంత మొత్తుకున్నా వారి కాఠిన్యత ముందు వీరి వేదన ఎందుకూ పనికి రాలేదు. తీరా మొంథా ధాటికి ధాన్యమంతా తడిసి తీరని వ్యథను మిగిల్చింది. రెండుచేతులు జోడించి కనపడ్డవారి నల్లా 'ఆదుకోండి సారూ' అని వేడుకుంటున్న ఈ వెన్నెముకలు విరగకుండా చూడాల్సింది సర్కారే కదా! పంటనష్టపోయి చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఒక్క రైతేకాదు పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు ఇప్పుడు వరదలో కొట్టుకుపోవడంతో వారంతా పుట్టెడు దు:ఖంలో ఉన్నారు. ఈ తుఫాన్ రైతుల్ని మాత్రమే కాదు, అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. సిద్దిపేటలోని అక్కన్నపేట మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న మోత్కులపల్లి వాగులోనుంచి బైక్‌పై వస్తున్న నవ దంపతులు గల్లంతై చనిపోయారు. అదే ప్రాంతంలో అప్పటివరకు అందరితో గడిపిన ఓ యువకుడు వాగుదాటుతూ మృతి చెందాడు. ఖమ్మం జన్నారం నిమ్మవాగులో వ్యాన్‌తో సహా డ్రైవర్ కొట్టుకు పోయాడు. ఇవి మచ్చుకు మాత్రమే. వెలుగు చూడని విషాద గాథలు ఇంకెన్నో. ఈ ఘటనలపర్వం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. ఎడతెరిపి లేని వానల గురించి హెచ్చరికలు చేస్తే సరిపోదు. పొంగిపొర్లుతున్న వాగులు, చెరువుల దగ్గర కనీస భద్రతను కల్పించాలి. నల్లగొండ జిల్లాలో గురుకుల విద్యార్థులు ఒకరిచేయి పట్టుకుని ఒకరు పరిసర ప్రాంగణాన్ని దాటడం వరద తాకిడికి నిదర్శనం. హైదరాబాద్ మహానగరం, ఖమ్మం, వరంగల్ లోనైతే నివాసాల్లోకి వర్షపునీరు వచ్చి, కాలనీల్లో వరద పోటెత్తడం, డ్రెయినేజీలు సైతం పొంగిపొర్లడంతో చాలా మంది ఇండ్లలోనుంచి బయటకు రాలేదు. రైళ్లను కూడా రద్దు చేశారు. ప్రతియేటా ఇదే పరిస్థితి ఎదురవుతున్నా ముందస్తు నివారణ చర్యల దిశగా సర్కార్ ఆలోచించడం లేదు. మొంథా ఒక తీవ్రమైన గాలివాన కాదు, ఒక గుణపాఠం. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరవాలి. నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి. రైతు రోదన పాలకుల మౌనాన్ని కదిలించకపోతే భారతదేశం భవిష్యత్తునే కొల్పోతుంది.

## అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.నాగేంద్ర ఆధ్వర్యంలో కాలవులపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగింపు



చిత్తూరు, నవంబర్ 01 ( విజన్ ఆంధ్ర ): చిత్తూరు నగరం గాంధీ రోడ్‌లో (కోర్టు డౌన్) జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యవేక్షణలో, స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గనిర్దేశంలో నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు. రహదారి విస్తరణకు ఆటంకం కలిగిస్తున్న కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. దీని మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.నాగేంద్ర ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో అక్రమంగా కాలువ పైన నిర్మించుకున్న వాటిని, సంతపేటకు వెళ్ళు మార్గం లక్ష్మీ థియేటర్ యొక్క ప్రహరీ గోడను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పావురాల బిక్షపతిని పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

### సుమలత మృతదేహానికి ఘన నివాళులు..



ములుగు నవంబరు 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలంలోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమకారుడు పావురాల బిక్షపతి శుక్రవారం రోజు తన భార్య సుమలతను బైక్ పై ములుగు వస్తుండగా కాసిందేవి పేట క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమలత అక్కడికక్కడే మరణించగా పావురాల బిక్షపతి తీవ్రంగా గాయపడినారు. శనివారం వారి స్వగ్రామానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విచ్చేసి సుమలత మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తీవ్రంగా గాయపడిన తన ఆత్మ మిత్రుడు పావురాల బిక్షపతిని ఓదార్చారు. జరిగిన ఘటనపై విచార వ్యక్తం చేశారు. సుమలత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ బిక్షపతి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, మంగపేట మండల ప్రధాన కార్యదర్శి ముంజపెల్లి సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్, రజక సంఘం నాయకులు గుమ్మడవెల్లి లక్ష్మణ్, ఎన్నిండ్ల మహేందర్, కత్తెనపల్లి సంపత్, వైనాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

### డీఈవో సిద్ధార్థ రెడ్డి



ములుగు నవంబరు 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): చెకుముకి సైన్స్ సంబరాలని జయప్రదం చేయాలని గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి షెడ్యూల్డ్ కాస్ట్ ఆఫీసర్ కొమురయ్య చేతుల మీదుగా ఆవిష్కరించి విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను డెవలప్మెంట్ చేయడం కోసం చెకుముకి టాలెంట్ టెస్ట్ 8,9,10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలు నవంబర్ 7 తారీఖున పాఠశాల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డీఈవో సిద్దార్థ్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ డిడి కొమురయ్య, జెవి వి అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య , ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ , సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ లు అర్షం రాజు,సాంబయ్య డి సి ఈ బి సెక్రటరీ సూర్యనారాయణ, అన్ని మండలాల ఎంఈఓ లు తిరుపతి, మేనక, ప్రభాకర్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, సాంబశివరావు ,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పెనుబల్లి,నవంబర్ 1(విజన్ ఆంధ్ర): పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో శనివారం ఉదయంజరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న భార్య భర్తల్లో భార్య అక్కడి కక్కడే మృతి చెందింది, వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చం ద్రుగొండ మండలం రా వికంపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటదాసు, అతని భార్య సంపూర్ణ (45) ఉదయం రావికంపాడు నుండి ద్విచక్ర వాహనంపై వీఎం బంజర్ మీదుగా ఆంధ్రాలోని జిలుగుమిల్లి వెళుతుండగా లంకపల్లి గ్రామం వద్ద వెనుక నుండి వస్తున్న లారీద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతోవాహనం అదుపు తప్పి భార్య భర్తలు కింద పడ్డారు ఈ ప్రమాదంలో భార్య సంపూర్ణ లారీ టైరు క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందారు,వెంకటదాసు కొద్ది పాటి గాయలతో ప్రమాదం నుండి బైటపడ్డారు, వి ఎం బంజర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన

### ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్



ములుగు నవంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా లో నిర్మించ తలపెట్టిన 10 ౦ 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. గట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి.సూర్య చంద్ర కళా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు , కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపధ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ. కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి . రాంసింగ్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యు డైస్‌లో కచ్చితమైన సమాచారం నమోదు చేయాలి

### సిద్ధార్థ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి



ములుగు నవంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ములుగు యందు నిర్వహించిన యు డైస్ ప్లస్ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సిద్ధార్థ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ "ప్రతి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని యు డైస్ ప్లస్ లో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.

## ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారిచే బెంచీల అందజేత



ములుగు నవంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట లో శనివారం ప్రధానోపాధ్యాయురాలు టి. శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాదవ్పూర్ యూనివర్సిటీ ఆలుమినీ అసోసియేషన్ హైదరాబాద్ , ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 50 వేల రూపాయల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు,వ్యవస్థాపకులు పింగళి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే మట్టిలో మాణిక్యాలనీ,వారే రేపు కాబోయే దేశ నిర్మాతలు అనే ఏకైక లక్ష్యంతో అనేక రకాల రూపాలలో ఈ విధమైన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలపై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం మహబూబాబాద్ మండలంలోని శనిగాపురం, మహబూబాబాద్ పట్టణం, లోనీ గ్రామం పరిధిలోని పాఠశాలలు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం), ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై మాట్లాడుతూ వారి అభ్యాస సామర్థ్యాలను, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మరింత నూతన పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. పాఠశాలల కిచెన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ నిర్దేశిత డైట్ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలు సమయానికి అందించాలని, నాణ్యతపై రాజీ పడకూడదని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ,"విద్యాశాఖ బలోపేతానికి ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెడుతోంది. ఉపాధ్యాయులు విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి కృషి చేయాలి," అని పేర్కొన్నారు. అదే విధంగా పిల్లల ఆరోగ్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి, వారి హెల్త్ రికార్డులను సకాలంలో అప్‌డేట్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు పౌష్టికాహారంతో పాటు పాటలు, ఆటల ద్వారా విద్యను అందించాలని, గర్భిణీలు, బాలింతలకు బలవర్ధక ఆహార పదార్థాలు సమయానికి అందించాలన్నారు. వారి ఆరోగ్య స్థితిగతులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అన్ని వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ అంశాలు పక్కాగా అమలు అవుతున్నాయో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ రావు, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

### కుటుంబ, సామాజిక వివాదాల పరిష్కారానికి కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాలు కీలకం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (విజన్ ఆంధ్ర): కుటుంబం మరియు సమాజంలో తలెత్తే వివాదాలను సామాజిక మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకొని శాంతియుత జీవనం గడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న మున్సిపాలిటీ భవనంలో ఏర్పాటు చేసిన "సకల జనుల కమ్యూనిటీ కేంద్రం"ను జిల్లా జడ్జి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ం "తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తులచే ఈ కేంద్రం నిర్వహించబడుతుంది. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం ఇక్కడ జరుగుతుంది. ఈ సేవలు పూర్తిగా ఉచితమైనవే, ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు," అని తెలిపారు. నేటి సమాజంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి తగాదాలు పెద్ద కేసులుగా మారి కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలను ముందుగానే పరిష్కరించడంలో సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలన్నారు. "పూర్వకాలంలో కమ్యూనిటీ పెద్దలు తమ సమాజంలోని వివాదాలను సామరస్యంగా పరిష్కరించేవారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు ఆధునిక న్యాయవ్యవస్థలో భాగంగా తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలి," అని న్యాయమూర్తి అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శాలిని షాకెల్లి మాట్లాడుతూ "సామాజిక మధ్యవర్తిత్వ శిక్షణ పొందిన వాలంటీర్లు కమ్యూనిటీల్లో వివాదాల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలి. ప్రజల్లో అవగాహన పెంచి సామరస్య వాతావరణం నెలకొల్పాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, మీడియేటర్లు శంతన్ రామరాజు, పిట్టల బుచ్చిరామారావు, సుతారపు వెంకటనారాయణ, ఎడ్ల శ్రీనివాస్, వాంకుడోత్ భద్రమ్మ, మరియు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరుల స్మరణలో సిపిఐ ఎంఎల్ నాయకులు



ములుగు నవంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శనివారం :గోవిందరావుపేట మండలం దుంపెల్లి గూడెం గ్రామంలో అమరవీరులను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం జెండాను ఆవిష్కరించి వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు భానుతు నరసింహ, నాంపల్లి స్వామి, పరకాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కేటుగాళ్ల నిజస్వరూపం బట్టబయలు

అమ్మాయిల గొంతు మార్చి ప్రజలను మోసం చేస్తూ పట్టుబడ్డ నిందితుల దర్యాప్తులో కీలక నిజాలు.

అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ లివింగ్ రిలేషన్షిప్ అంటూ మోసం.

మోసం చేసిన డబ్బులతో ఖరీదైన మొబైల్ ఫోన్, బైకు కొనుగోలు.

ముఠాలో మరికొందరి సభ్యుల పాత్ర పై దర్యాప్తు.

నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ సమస్యలను దూరం చేస్తామని మోసం

తవ్వే కొద్ది నిజాలు బయటకు వస్తున్న తీరు

మ్యారేజ్ బ్యూరో పేరుతో లివింగ్ రిలేషన్షిప్ సరికొత్త మోసాలు చేస్తున్న కేటుగాళ్లు.

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

(నిందితుల వివరాలు



ఆదిలాబాద్ : ఏ1. మాలోత్ మంజి ఏ కృష్ణవేణి (21) తండ్రి బాలు, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా. ఏ2. బుక్య గణేష్ (19) తండ్రి శ్రీను,రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా. ఏ3. రూపవత్ శ్రావణ్ కుమార్ (18) s/o శంకర్, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా. ఏ4) మైనర్ బాలుడు, రామచంద్రపురం తండా మఠంపల్లి మండలం. సూర్యాపేట జిల్లా.) ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రిమాండ్ చేయబడిన అంతర్రాష్ట్ర మోసగాళ్ళ ముఠా సభ్యుల దర్యాప్తునందు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలుపుతూ,

వారు మోసాలకు పాల్పడ్డ వివరాలు

మోసగాళ్లు అమ్మాయిల గొంతు మార్చి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు లక్ష్మీకాంత వద్ద 8 లక్షల రూపాయలు మోసం చేస్తే కేసు నమోదు చేసే విచారణ చేపట్టడం జరిగింది.

విచారణలో బయటపడ్డ నిజాలు...

నిజాంపేట్ మెదక్ జిల్లా నందు సంతోష్ వద్ద నుండి 48000 అమ్మాయిల గొంతుతో మోసం చేయడం జరిగింది. క్రైమ్ నెంబర్ 65/2025, 318 (4) బి.ఎన్.ఎస్., సెక్షన్ 66-డి ఐటీ చట్టం. ?? అదేవిధంగా నిందితులు మోసపూరితమైన మాయ మాటలతో అమ్మాయిల పేరుతో కామారెడ్డి జిల్లా లింగంపేట నందు రాములు అనే వ్యక్తి దగ్గర నుండి ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. క్రైమ్ నెంబర్ 90/2025 అండర్ /సెక్షన్ 318 (4) బి.ఎన్.ఎస్. & sec 66 (సి). ఐటీ చట్టం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు మాయ మాటలతో ఒకరిని మోసం చేయడం జరిగింది. ఫ్లిప్ కార్ట్ నందు కొనుగోలు చేసిన వస్తువులతో ఆన్లైన్ నందు సమస్యలు పరిష్కరిస్తాం అని వీడియో కాల్ ద్వారా మంత్ర గాని వేషధారణలో పశువుల ఎముకల తో ఆన్లైన్ నందు నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ పలువురు ని మోసం చేయడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ నందు అమ్మాయిల ఫోటోలతో మ్యారేజ్ బ్యూరో అంటూ సహజీవనం పేరుతో పలువురుని మోసం చేయడం జరిగిందని తెలిపారు. మోసం చేసిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడి ఖరీదైన ఐఫోన్ మరియు బైక్ లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఐటి కోర్ ఎస్సై గోపికృష్ణ, ఎస్సై రమ్య, ఏఎస్ఐ గోకుల్ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర) శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ 1నుండి 30వ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ - 1861 అమలులో ఉంటుం దని జిల్లా ఎస్పీ డి. జానకి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు పోలీసు విభాగానికి సహకరించవ లసిందిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర) అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా జడ్చర్ల రూరల్ సర్కిల్ సంబంధిత మూడు మండలాల ప్రజలు, యువకులు, పోలీస్ సిబ్బంది కలిసి మొత్తం 85 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు భద్రత కల్పించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉండాలి. ఇంతమంది స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం చూసి ఆనందంగా ఉంది," అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్సై శివానందం గౌడ్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, మిడ్జిల్ ఎస్ఐ శివప్రసాద్, జడ్చర్ల రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ

### ఆవిష్కరణకు రంగా తనయుడు రాధా



సత్తుపల్లి నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): నేడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరుపనున్నట్లు సత్తుపల్లి మున్నూరు కాపు కమిటీ సభ్యులు తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా విగ్రహాల సమూహం వద్ద వంగవీటి మోహన రంగా ఏడు అడుగుల కాంస్య విగ్రహాన్ని రంగా తనయుడు విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధా ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు రంగిశెట్టి చంటి కాలినేని సాయి, తోట గణేష్ బాబు, పెద్దిరెడ్డి పురుషోత్తం, నల్లాకుల సూరిబాబు, బత్తుల రాంబాబు హరి , కురిసేట్టి హరి మూలగుండ్ల అప్పారావు తదితరులు తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం సత్తుపల్లి మున్నూరు కాపు మన సమారాధన కార్యక్రమం జరగనుందని వారు వివరించారు. ఆవిష్కరణకు ముందు భారీ కార్ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు

## మోంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ముదిరాజులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే హామీ




వరంగల్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని ముదిరాజులకు మోంథా తుఫాన్ తీవ్ర ఆర్థిక నష్టం కలిగించింది. చెరువుల్లో చేపలు నష్టపోవడంతో పాటు, జాలీలు వరద నీటిలో కొట్టుకుపోయి పెద్ద నష్టం వాటిల్లిందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావుల రాజు శనివారం ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజులకు జరిగిన నష్టాన్ని అధికారుల ద్వారా అంచనా వేసి, మత్స్యశాఖ ద్వారా తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

హైదరాబాద్,నవంబర్ 1 :ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

## ఉప ఎన్నికల్లో ఓ వర్గం ఓట్ల కోసం కొమ్ము కాస్తున్న సిఎం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ శాఖ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అమిరి శెట్టి రాజ్ కుమార్, అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ ని అవమానించే విధంగా దేశ ప్రధానిని అవమాన పరుస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. దేశ మహిళల కుంకుమను తుడిచిన పాకిస్తాన్ గుండాలు, ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ తో ప్రతి దాడి చేస్తే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలలో దేశ గౌరవాన్ని, సైనికుల త్యాగాలను అవమాన పరుస్తున్నారని, కేవలం ఒక వర్గం ఓట్లకు కొమ్ముగాస్తూ ఎన్నికల ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. వెంటనే రేవంత్ రెడ్డి దేశ ప్రధాని మోడీ, సైనికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి బింగి సత్యనారాయణ, రాకేష్ రిన్వ్, రెడ్డి మల్ల అశోక్ , పచ్చ వెంకటేశ్వర్లు, కొండ వెంకటేష్, నస్పూర్ జోన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మల్యాల శ్రీనివాస్, కుమారస్వామి, మణికంఠ, రాజబాబు , కాసం శ్రీనివాస్, రవీందర్, రాజమౌళి సతీష్, సాయి కృష్ణ, వెంకటేష్,అందె శ్రీనివాస్, కావేటి మనిష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో విషాదం

## బాత్రూమ్ గోడ కూలి విద్యార్థి నవధిప్ యాదవ్ మృతి..

### శోక సంద్రంలో తల్లిదండ్రులు



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్01(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.గ్రామంలోని యాదవవాడలో శనివారం రోజున స్కూల్ కి వెళ్లకుండా ఇంటి వద్దనే ఆటలు ఆడుకుంటూ ఇంటి ప్రక్క గల దారి వెంట దుకాణం కు వెళ్లు క్రమంలో దారి ప్రక్కనే గల పొరుగింటి వారైనా బన్న రమేష్ గారి బాత్రూం గోడ కూలి పిల్లవాని మీద పడడంతో తలలో తీవ్ర రక్తస్రావం కావడం వలన వేల్పుల నవధిప్ యాదవ్ తండ్రి సాంబరాజు(11) హెలో హిం పాఠశాలలో 5వ తరగతి చదివే విద్యార్థి మృతి చెందాడు.దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.వివరాలలోకి వెళితే..బాత్రూమ్ గోడ వర్షాలతో బాగా తడిసిపోయింది.చిన్నారి నవధిప్ యాదవ్ ఆ గోడ ప్రక్కన్న నిల్చున్నాడు.అయితే గోడ ఉన్నఫళంగా కుప్పకూలింది.ఇటుకలు చిన్నారి నవధిప్ పై పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే నవధిప్ తండ్రి సాంబరాజు వెంటనే కొడుకును ఆసుపత్రికి తీసుకెళ్లాడు అప్పటికే నవధిప్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.నవధిప్ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చింతలపల్లి గ్రామాన్నే కంటతడి పెట్టించింది

## వరద నష్టం పై త్వరగా సర్వేను పూర్తి చేయాలి

### రోడ్ల మరమ్మతులు సత్వరమే పూర్తి చేసి రాకపోకలకు పునరుద్ధరణ చర్యలు చేపట్టండి

### మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ): వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై సర్వే త్వరగా పూర్తిచేసి ఆ నివేదికను త్వరగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం తీవ్ర వరద ప్రభావంతో హనుమకొండలోని సమ్మయ్య నగర్ పరిధిలోని కాలనీల్లో జరిగిన నష్టం పై అధికారులు ప్రాథమిక అంచనా కోసం సర్వే నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి అధికారులు, బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా అమరావతి నగర్ లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఇంటికి వెళ్లి నష్టం జరిగిన వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారాన్ని అందించేందుకు ప్రాథమిక అంచనా కోసం చేపట్టిన ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ఏ ఒక్క ఇల్లు కూడా విడిచి పెట్టొద్దని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ఇండ్లు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించగా ఆరు అగ్నిమాపక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దెబ్బతిన్న రోడ్లను సత్వరమే తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలు సాగే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు భారీ నుండి తప్పించేందుకు సమ్మయ్య నగర్ , వివేక్ నగర్, అమరావతి నగర్, టీవీ టవర్ కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు కోసం అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ముంపు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణను వేగవంతం చేయాలన్నారు. అక్కడ ఉన్న బాధిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద నష్టం వల్ల కలిగిన వివరాల నివేదికను ప్రభుత్వానికి అందించి పరిహారం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను త్వరగా మరమ్మతు పనులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఆర్ అండ్ బి డీఈలు ఉదయ్, గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న, ప్రధాన మంత్రి అప్రెంటిషిప్ మేళ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): ఈనెల 10న ప్రధానమంత్రి అప్రెంటి షిప్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ, శిక్షణ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి అప్రెంటీస్ షిప్ మేళా ప్రోత్సాహక పథకం కింద, అప్రెంటిస్సిప్ చట్టం- 1961 ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సుమారు 20 పరిశ్రమలు, సంస్థలు పాల్గొననున్నాయని తెలిపారు. అప్రెంటిపిప్ చట్టం కింద నమోదు చేయబడిన అన్ని సంస్థలు తమ వద్ద ఖాళీగా ఉన్న శిక్షణ అవకాశాలను అందుబాటులో ఉంచను న్నాయి. ఐటీఐ ఇతర కోర్సులు ఉత్తీర్ణులైన అభ్యర్థులు పాల్గొనవచ్చని. కనీస వయస్సు 14. సంవత్సరాలు ఉండాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకవాలని కోరారు. దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవా లని సూచించారు .పూర్తి వివరాలకు ప్రభుత్వ ఐటీఐ ,ఏటీసీ, మహబూ బ్నగర్ (బాయ్స్), మేటుగడ్డ, మహబూబ్ నగర్ లో సంప్రదించాలని కోరారు.

## హరీష్ రావుకు ఆర్ ఎల్ ఆర్ , బీఆర్ఎస్ నేతల పరామర్శ!



ఉప్పల్, నవంబర్ 01(విజన్ ఆంధ్ర ): సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని హైదరాబాద్ కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో శనివారం పరామర్శించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, కేటీఆర్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాయ ప్రవీణ్, గంధమల్ల బాలరాజు, పొట్ట వినోద్ కుమార్, చౌడబోయిన రాజు ముదిరాజ్, తదితరులు పాలొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

### వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ): భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు రఘునాథ పాలెం సి ఐ

ఖమ్మం అర్బ నవంబర్ 01 (విజన్ ఆంధ్ర) రఘునాథ పాలెం లోని ఆపిల్ సెంటర్ లో ఈ రోజున ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం టౌన్ ఏసీపీ పర్యవేక్షణలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక అనుమానస్పద వాహనంలోని ఇద్దరు వ్యక్తుల నుండి 30 లక్షల విలువ గల హషీష్ ఆయిల్ (గంజాయి ఆయిల్) ,వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ గజ్జెల నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ A లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ B లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ C లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ D లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి A జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి C, క్యాటగిరి D లలోని ఓటర్లను కేటగిరి A కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అండగా మా ప్రభుత్వం

## మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో 01 నవంబర్ : తెలంగాణలో కురిసిన అతి భారీ వర్షాలకు ఎవరు అధర్య పడద్దని అందరికీ ప్రభుత్వము అండగా ఉంటుందని బిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వరదబాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీనఇంతకుముందున్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో అతి భారీ వర్షం సంభవించి ప్రజలకు అపార ప్రాణ మరియు ఆస్తి నష్టం కలిగించిందని, పంట చేలలో ఉన్న వరి మరియు ఇతర పంటలే కాకుండా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అమ్మడంకోసతీసుకువచ్చిన వరిధాన్యంలో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పూర్తిగా కొట్టుకపోవడమే కాకుండా వేలాది మెట్రిక్ టన్నుల వరిధాన్యం అకాల వర్షానికి తడిచి రైతులకు అపారనష్టాన్నికలిగించిందని అన్నారు. ఈ అపారనష్టం పై వెంటనే స్పందించి స్వయంగా నేను మరియు జిల్లా కలెక్టర్ కె. హైమావతి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టడం జరిగిందని, అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వద్ద వరదలో గల్లంతయి మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలను, మరియు అధిక వర్షాలతో మృత్యువాత పడ్డ ఎనిమిది పశువుల యజమానులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని అన్నారు. ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఏరియల్ సర్వే ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో పంట నష్ట తీవ్రతను, చెడిపోయినరహదారులను,కల్వర్టులనుపరిశీలించి హనుమ కొండ కలెక్టరేట్ లో అధికారులతో వరద నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అధిక వర్షాలతో ప్రధాన రహదారితోపాటు వివిధ కాలనీలలో నిలిచిన వరద నీటితో ప్రజలు పడ్డ ఇబ్బందులు భవిష్యత్తులో కలగకుండా హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయల తో డిపిఆర్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో 3491 మంది రైతులకు సంబంధించిన 4844 ఎకరాల్లో వరి, 393 రైతులకు సంబంధించిన 588 ఎకరాల్లో పత్తి, 32 రైతులకు సంబంధించి 51 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం కలిగిందని, వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 2565 మంది రైతులకు సంబంధించిన 3454 ఎకరాలలో వరి, 24 మంది రైతులకు సంబంధించిన 37 ఎకరాల మొక్కజొన్న, 290 మంది రైతులకు సంబంధించిన 454 ఎకరాల పత్తి పంట నష్టంను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వాటితోపాటు అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లను, కల్వర్టను గుర్తించి వాటి పునరుద్ధరణ పనులతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అధిక వర్షాలతో తడిసిన 100 మంది పైగా రైతులకు చెందిన 230 మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం తడువగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తడిచిన ఆ వరి ధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనితెలిపారు.

# పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకున్న నర్సాపూర్

### - టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు

### - దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ





నర్సాపూర్, నవంబర్ 1:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) మెదక్ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీ తెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందే మాతరం గీతం లోని సుజలం,సుఫలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు. గ్రామాలు పిలుస్తున్నాయి అనే నినాదం రావాల న్నారు. ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహ కులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహద పడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి దిశగా యువత ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 , (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టిటిడిసి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ సెంట్రింగ్ యూనిట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కష్టపడి నేర్చుకుంటే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పక లభిస్తాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుం టామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోందని, మహిళలు కూడా ఈ రంగంలో ముందుకు రావాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు కలెక్టర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఎం, ఎపిఎం, న్యాక్ ఏడి స్వప్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మధిర ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, నవంబర్ -1( విజన్ ఆంధ్ర ): వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరుగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రెయిన్లు, రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్ & బీ, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డ్రైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్ & బీ డిఇ శంకర్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నష్టంపై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రైతులకు భరోసా..

**సీఎం ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందిస్తాం ఎమ్మెల్యే నాగరాజు**



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్01(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల పరిధిలోని సోమారం మరియు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు ?10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వెంటనే నష్టపోయిన రైతులు ,కౌలు రైతులకు కూడా పరిహారం అమలు అవుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.. ఈ ఆర్థిక సహాయం వరి, పత్తి పంటల రైతులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. మరియు 56,54 వ డివిజన్ ప్రజలను తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టిదని గుర్తు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటేనే ప్రభుత్వ సహాయం సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు గత ప్రభుత్వం లా మాటలు ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం కాబట్టే తక్షణమే సహాయం ప్రకటించి నష్టపోయిన ప్రతి ఇంటిని ప్రతి ఒక్క కుటుంబాన్ని, రైతులు,కౌలు రైతులకు సైతం ఆదుకుంటామని తెలిపారు. సిగ్గులేని నాయకులు ప్రకృతి విలయాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుమాలిన పని అని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు కార్యకర్తలుమరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మొంతా తుఫాను భాదితులకు తక్షణమే సాయమందించాలి, పలివేల్పుల భగత్సింగ్ నగర్

**కాలనీని అధికారులు సందర్శించాలి**

**సీపీఐ జిల్లా నాయకుల డిమాండ్**




హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 1( విజన్ ఆంధ్ర ):కురిసిన అతి భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం, అధికారులు సాయం అందించాలని లిసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, కొట్టిపాక రవిలి లు డిమాండ్ చేశారు. ఈ రోజు బాధితులతోghmc అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ గారికి, హన్మకొండ రెవెన్యూ అధికారులను కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఊహించని రీతిలో వరద ముంపు కు గురైన ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇండ్లల్లో కి పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో భయాందోళన చెందిన ప్రజలు బయటికి రావడం, పక్క ఇంటి వారూ, కొంతమంది వాలంటీర్లు సాయం వల్ల కొంత వరకు ప్రాణ నష్టం జరగక పోయినా పెద్ద ఎత్తున ఇంట్లోని విలువైన సామగ్రి టీవీలు ,మంచాలు ,బట్టలు , నిత్యావసరాలు,డబ్బులు ఇలా పెద్ద ఎత్తున ఒక్కో కుటుంబం లక్షలాది రూపాయలు నష్ట పోయారని అన్నారు. నేటికీ ఇండ్లల్లో నుంచి నీళ్లు బయటకు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తినడానికి భోజనం పంపిస్తున్న ప్రభుత్వం వారి మిగతా అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణ సహాయం కింద కనీసంగా ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన తక్షణ సహాయం అస్సలు సరిపోదని అన్నారు. సీఎం గారు ప్రకటించినదికూడా ఇచ్చే ఏర్పాట్లు ఏవీ అధికారులు చేస్తున్నట్టు లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితిని చక్కబెడుతూనే వరద నివారణకు శాశ్వత చర్యలు, పరిష్కార మార్గాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను కోరారు. పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రవీణ్,జూకంటి పద్మ , దేవరకొండ కొమురయ్య, పూజారి కళమ్మ , బద్రూన్ బీ, గౌసియా, అబ్జల్బీ, బొంగు రమ,గుజ్జరి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పర్యటనకు వచ్చిన 16 మంది శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐ. ఇ. ఎస్, ఐ ఎస్ ఎస్ అధికారులు

## క్షేత్ర పర్యటనకు ఏర్పాట్లు పూర్తి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లోని శిక్షణ ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చింది. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు వచ్చిన 16 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి వారిని పరిచయం చేసుకున్నారు. నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం, తాంసి మండలంలోని బండల నాగపూర్, తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామాల్లో మూడు బృందాలుగా విభజించి పర్యటన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా, ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కూడా క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం, వ్యవసాయం, జీవనోపాధి తదితర అంశాలపై అధికారులు అధ్యయనం చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆదిలాబాద్ జిల్లా గురించి వివరిస్తూ, తెలంగాణ కశ్మీర్ గా పిలువబడే ఈ ప్రాంతంలో వివిధ మతాలు, కులాల ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారని చెప్పారు. కొమురం భీమ్‌ను ఆదివాసీలు తమ ఆరాధ్య దైవంగా భావిస్తారని, పత్తి సాగు ప్రధానంగా జరుగుతున్న రైతు ఆధారిత జిల్లా అని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న ముఖ్యమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఆర్. ఓ. ఎఫ్.ఆర్. , రేషన్ కార్డులు తదితర పథకాలపై శిక్షణ అధికారులకు వివరాలు అందజేశారు. క్షేత్ర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పర్యటన ముగింపులో అధ్యయన ఫలితాలపై సూచనలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ కాజల్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి కోఆర్డినేటర్ స్వామి, తలమడుగు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్

**నిందితుడిపై ఇదివరకే పట్టణంలో రౌడీషీటు నమోదు.**
**నిందితుడికి వాహనం అద్దెకు ఇచ్చిన వాహనం స్వాధీనం.**
**వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**
**హెూటల్కు తీసుకువెళ్తానని నిర్మల్ ఖానాపూర్ వద్ద వదిలిన నిందితుడు.**
**వాహన యజమానులు నిందితులకు, నేరస్తులకు వాహనాలకు అద్దెకు ఇస్తే వారు చేసే నేరాలకు వాహనం స్వాధీనం అవుతుందని సూచన.**
**(ఫిర్యాదుదారు :- సర్దర్ విక్రమిత్ సింగ్ S/O హర్మేష్, వయస్సు 32 సంవత్సరాలు, కులం సిక్కు, వృత్తి: హార్వెస్టర్ పార్మెన్, పంజాబ్ రాష్ట్రంలోని మరదన్ లోని సంగ్రూర్ గ్రామం, ఇప్పుడు ఆదిలాబాద్ లాడ్జిలో ఉంటున్నాడు.)**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01, ( విజన్ ఆంధ్ర) : తేది 21.10.2025 రోజున రాత్రి 23 30 గంటలకు భోజనం చేయడానికి లాడ్జ్ నుండి బయలుదేరాడు, ఇద్దరు వ్యక్తులు తనను చూసి, ఆటోలో వచ్చి, ఎక్కడికి వెళ్ళాలో అడిగారు, దానిపై అతను భోజనం చేయడానికి అని వారికి సమాధానం ఇచ్చాడు. ఇంతలో వ్యక్తులు అతన్ని నమ్మించారు. హైవే రోడ్డులో మంచి ఆహారం అందుబాటులో ఉందని మరియు ఆటో టీజీ 01టి1 288 లో తమతో పాటు తీసుకెళ్లారు. అప్పుడు ఒక వ్యక్తి అతని దగ్గర కూర్చుని డీజిల్ కోసం శ్రీనివాస పెట్రోల్ పంప్ వద్ద ఆటోను ఆపి, డబ్బులు చెల్లింపు చేయమని చెప్పాడు. అతను చెల్లింపు చేస్తున్నప్పుడు వ్యక్తి తన ఫోన్ పే పాస్వర్డ్ చూసినడు. అక్కడ నుండి వెళ్ళిన తరువాత నేరడిగొండ సమీపం లో అతనికి ఎక్కువగా మద్యం త్రాగించారు. తర్వాత అతని వద్ద నుండి డబ్బులు మరియు ఫోన్ తీసుకుని నిర్జీవ ప్రదేశంలో వదిలి వెళ్ళినరు. 22.10.2025 న సుమారు 0730 గంటలకు అతను నిర్జన ప్రదేశంలో ఉన్నాడు. అక్కడ నుండి అతను వెళ్లి కొంతమంది వ్యక్తులను చూశాడు, వారు ఆదిలాబాద్ నుండి ఖానాపూర్ ప్రాంతంలో ఉన్నారని వారికి చెప్పారు. వెంటనే కొంతమంది వ్యక్తులతో ఫోన్ చేసి డబ్బు తీసుకుని 22.10.2025 న మధ్యాహ్నం 12:30 గంటలకు బస్సులో ఖానాపూర్, నిర్మల్ మీదుగా ఆదిలాబాద్కు తిరిగి వచ్చాడు. వ్యక్తులు నికర నగదు రూ.50,000/- అతని ప్యాకెట్. నుండి మరియు అతని ఒప్పో రెనో 13 ప్రొ ఫోన్ దాని సిమ్ నెం. 6283623332, మొబైల్ను దొంగిలించాడని చెప్పాడు. ఆ తరువాత, అతను తన ఖాతాను తనిఖీ చేసాడు, అందులో రూ.46,000/- ఇతర అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. 28 వ తారీకున ఉదయం 2 టౌన్ సీఐ తన సిబ్బంది తో కలిసి బస్టాండ్ ఏరియా లో వెహికలే చెకింగ్ చేయుచుండగా నిందితులు ఇద్దరు మళ్ళీ ఆదేవిదంగా నేరం చేయడానికి వచ్చి దొరికిపోయారు.

నిందితులు: A-1: రాథోడ్ యువరాజ్ S/ దత్తా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం : లంబాడా, ఎక్క: డ్రైవర్, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ గ్రామం.)

A-2: జాదవ్ కిరణ్ 5/ రమేష్, వయస్సు: 28 సంవత్సరాలు, కులం0: లంబాడా, ఎక్క: కూలీ, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ గ్రామం. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3,4 లలో జిల్లాకు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**జాగృతి జనం బాటను విజయవంతం చేయండి**
**తెలంగాణ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ చారి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01 , (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి కల్వకుంట్ల కవిత తలపెట్టినటువంటి జాగృతి జనం బాటను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ చారి అన్నారు, ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లాలో నవంబర్ 03,04 జిల్లాకి కల్వకుంట్ల కవిత పర్యటించానున్నారని ముఖ్యంగా జిల్లాలో నెలకొన్న సమస్యలు, రైతులు తేమశాతం, మద్దతు ధర, అకాలవర్షాల తో ఏర్పడిన పంట నష్టం తదితర అంశాలతో పడుతున్న ఇబ్బందులు పెండింగ్ లో ఉన్నా ప్రాజెక్ట్ లను సందర్శించి మేధావులతో మమేకమై సమస్యల కార్యాచరణకు సిద్ధం అవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆదిలాబాద్ జిల్లా ప్రజలు హాజరవాలని కోరారు, ఇప్పటికే పలు సంఘాలు నాయకులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేక లలిత యాదవ్, జిల్లా నాయకులు సంగీత రెడ్డి తెలంగాణ జాగృతి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారన్న, తెలంగాణ జాగృతి ఆదిలాబాద్ జిల్లా నాయకులు వేణుగోపాల్ యాదవ్,రంగినేని శ్రీనివాస్, ప్రమోద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ఆర్ఎం ఆఫీసులో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

## సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించిను- ఆర్.యం. భవాని ప్రసాద్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) ఆర్టీసీ ఎం.డి మరియు వైస్ చైర్మన్ ఆదేశానుసారంగా, శనివారం ఆర్టీసీ రీజినల్ కార్యాలయం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రీజినల్ మేనేజర్ యస్. భవానీప్రసాద్ ఆద్వర్యంలో "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా, తేది. 27. 10.25 నుండి 02.11.2025 వరకు ఉన్న సందర్భంగా, శనివారం ఆర్.యం. కార్యాలయం లోని సిబ్బంది చే. ప్రతిజ్ఞ చేయించారు. మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి, నిజాయితీ మరియు నిబద్ధత కలిగిన సంస్కృతిని పెంపొందిస్తాము అని, మేము ఎటువంటి లంచాలు ఇవ్వము లేదా స్వీకరించము అని, మేము పారదర్శకత, బాధ్యత,న్యాయసమానత ఆధారంగా మించి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటాము అని వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు మరియు అనుసరణా విధానాలను పాటిస్తాము అని, మేము మా సిబ్బందికోసం నైతిక నియమావళిని స్వీకరిస్తాము. మా ఉద్యోగులకు వారి విదులతో సంబంధమైన చట్టాలు, నియమాలు మొదలైన వాటి పట్ల



అవగాహన కల్పిస్తాము అని, మేము పిర్యాదుల పరిష్కారం మరియు విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏర్పాటు చేస్తాము అని... తద్వారా వారు ఫిర్యాదులు మరియు మోసపూరిత చర్యలను నివేదించ గలుగుతారు అని, మేము భాగస్వాములు మరియు సమాజం యొక్క హక్కులు, ప్రయోజనాలను రక్షిస్తాము అని.ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్. ఎం (డి) .హర్ష, డిప్యూటీ ఆర్ఎం (మెయింటినెన్స్) రామయ్య, అకౌంట్స్ ఆఫీసర్ ఎల్ రమేష్, ఆర్ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అహనా పెళ్ళంట' వ్యాఖ్యలు.. కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ కౌంటర్




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ ఇచ్చారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు..

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు ముంబైకి దారిమళ్లించిన పైలట్

హైదరాబాద్,నవంబర్1 : ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దొరికినంత చెరువు చాపలను దోచుకున్నారు?

**మత్స్యశాఖ జిల్లా అధికారి రాకతో చెరువు నుండి పారిపోయారు!!**
**చాపల పర్మిషన్లు అయిపోయిన రెన్యువల్ చేసుకోరు? సింగోటం చెరువులో అక్రమ చాపలను పట్టడం మానుకూరు?**
**ప్రశ్నించిన పత్రికా ప్రతినిధులపై అధికారుల, పోలీసుల సమక్షంలోని దాడికి యత్నించారు**
**జిల్లా మత్స్యశాఖ అధికారి తనిఖీకి రావడంతో వెలుగులోకి వచ్చిన అక్రమ చెరువు చాపల దందా**
**పర్మిషన్లు లేకుండా చెరువు చాపలను పట్టిన సంగం వ్యక్తుల రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం!! జిల్లా ఏడి రజిని!!**





కొల్లాపూర్ నవంబర్ 1 (విజన్ ఆంధ్ర) : మత్స్యశాఖ కుటుంబాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లలో నిధులు మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులలో చిన్న చేప పిల్లలను వదిలి మత్స్యశాఖ కుటుంబాలకు ఒక భరోసాను కల్పిస్తుంటే. పర్మిషన్లు అయిపోయిన తిరిగి పర్మిషన్లు పొందకుండా ఆ చెరువులో ఉన్న చేపలని మింగేస్తున్నారు కొందరు. కొన్ని చెరువులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాటిలో చేపలను పట్టాలంటే జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నుండి అధికారులతో పర్మిషన్లు తీసుకొని మత్స్యశాఖ సంఘం సభ్యులు చెరువులో ఉన్న చేపలను పడుతున్న విషయం మనకు తెలిసిందే. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం చెరువు లో చాపలను పట్టే పర్మిషన్ జూన్ మాసంలో అయిపోయిన సంగతి మర్చిపోయారా?? జూన్ నుండి తిరిగి పర్మిషన్లను తీసుకునేది మర్చిపోయారా? తెలియదు కానీ,, సింగోటం చెరువులో ఉన్న చేపల సంపదను ఆంధ్ర జలారులతో చేతులు కలిపి దోచేస్తున్నారు? గత నాలుగు నెలల నుండి పర్మిషన్లు అయిపోయిన సంగతి మరిచి , జిల్లా మత్స్యశాఖ నుండి సింగోటం చెరువుకు మళ్లీ పర్మిషన్ తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా సింగోటం చెరువు చేపలను పడుతూ ఆ చేపలను ఆంధ్ర దళారులకు విక్రయిస్తున్నారని కొందరు జిల్లా మత్స్యశాఖ ఏడికి ఫిర్యాదు చేయడంతో శనివారం సింగోటం చెరువు వద్దకు తనిఖీకొచ్చిన జిల్లా ఏడి రజిని కి అక్రమంగా చెరువు చాపలను పడుతూ ఇక్కడి సంపదను ఆంధ్ర జలారులకు విక్రయిస్తున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లా ఏడి తెలిపిన పూర్తి వివరాలకు వెళ్తే, సింగోటం చెరువు మూడు గ్రామాల మత్స్యకారులకు కేటాయించబడింది అని ప్రతి ఏటా జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నుండి చెరువులో చేపలను పట్టడానికి మూడు గ్రామాలకు చెందిన మత్స్యకారుల సంగం వ్యక్తులు పర్మిషన్లు తీసుకొని చెరువులోని చాపలను పడుతుంటారు. అయితే ఈ సంవత్సరం జూన్ మాసంలో చాపలను పట్టే పర్మిషన్లు అయిపోయిన తిరిగి రెన్యువల్ చేసుకోవాల్సిన సంఘం మత్స్యశాఖ వ్యక్తులు రెన్యువల్ చేసుకోకపోగా గత నాలుగు నెలల నుండి అప్పుడప్పుడు చెరువులో చేపలను పడుతూ ఇక్కడి మత్స్య సంపదను ఆంధ్ర జలారులకు విక్రయిస్తూ, స్థానికంగా ఉండే కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తూ చెరువు సంపదను ఆంధ్ర జలారులకు విక్రయిస్తున్నారు అని ఇక్కడి మత్స్యశాఖ కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఆరోపణలు చేశారు.నేను ఇటీవలే పర్మిషన్లు తీసుకోండి అని నోటీసులు ఇచ్చానని అయినా పర్మిషన్లను తీసుకునే విషయాన్ని మర్చిపోయి చెరువులో చాపలు పడుతున్నారని సమాచారం నాకు రావడంతో శనివారం సింగోటం చెరువు వద్దకు వచ్చే తనిఖీ చేశానని, నేను వస్తున్న సంగతి ముందే తెలిసి అక్రమంగా చేపలను చాపలను పడుతున్న వ్యక్తులు ఇక్కడి నుండి తప్పించుకొని వెళ్లారని ఆమె తెలిపారు. అలాగే ఆ సమయంలో కొందరు సంఘం సభ్యుల తో మాట్లాడడం జరిగిందని, మీ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏదైనా లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆమె సభ్యులకు హెచ్చరికలు చేసి వెళ్లారు. ఈ విషయంపై జిల్లా సంఘం ప్రెసిడెంట్ కు వాకిటి ఆంజనేయులు కు ఫోన్ చేయగా కవరేజ్ ఏరియాలో లేదా లేదని స్పందన వచ్చింది.

# ఘనంగా జాతీయ కర్రసాము సదస్సు ప్రారంభం

**సొంటిరెడ్డి పున్నారెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ వేడుకలు**
**సంప్రదాయ క్రీడలకు మరింత గుర్తింపు అవసరం**




కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని గజులరామారాం డివిజన్‌లో ఉన్న శ్రీ ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో బూమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కర్రసాము సదస్సు, సెలెక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ కర్రసాము నిర్వాహకులు మహమ్మద్ రఫీ షేక్ అధ్యక్షత వహించగా, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"కర్రసాము వంటి సంప్రదాయ క్రీడలు మన సంస్కృతికి ప్రతీకలు అని చెప్పారు. ఈ ఆటలు పిల్లల్లో ధైర్యాన్ని, చాతుర్యాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు. ఆధునిక క్రీడలతో పాటు మన సంప్రదాయ క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి," అని ఆయన పేర్కొన్నారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వచ్చిన యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, బూమ్స్ అకాడమీ నిర్వాహకులు కృష్ణ, కర్రసాము ప్రదర్శించిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంప్రదాయ క్రీడల ప్రోత్సాహానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# దేశ సమైక్యతను, సంస్కృతిని, విలువలను కాపాడాలి

## భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు




కడప, నవంబర్ 1 (విజన్ ఆంధ్ర) రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం యోగివేమన విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనంలోని అన్నమయ్య సెనేట్ హాలులో ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవ వేడుక సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు. పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులకు భారత ఔన్నత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాష తీయదనం, కడప జిల్లా కళా సాహిత్య విశిష్టతను విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివరించారు అనంతరం యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి మనోభావాలను అందిపుచ్చుకుని విలువైన సందేశాన్నిచ్చిన వెంకయ్యనాయుడు విద్యార్థులకు తెలియజేశారు.దేశ సమైఖ్యతకు, దేశ అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో నేటి యువత కీలక పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని, విద్యా వికాశంతో పాటు యోగా, క్రీడలు, కళలు, సాహిత్యం, మానసిక వికాసంపై దృష్టి సారించాలని విద్యార్థులకు తెలిపారు. మన కట్టుబొట్టు, మన సంస్కృతి సంప్రదాయాలు, మన వేశాభాషలు, మన యాస ను కాపాడుకోవడం ముఖ్యం అనిఆయన అన్నారు .అదేవిధంగా అందం, చందం, హుందాతనం అన్నీ అవసరమే వాటితో పాటు మాటతీరు, మర్యాద మనన్నలు, పెద్దలంటే గౌరవం, ఆరోగ్యకరమైన భారతీయ ఆహారపు అలవాట్లను అవలంభించాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలనీ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని కేటాయించి ప్రేమ అనుబంధాలను బలపరుచుకోవాలనీ అనురాగం.పెంపొందించాలనీ సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలనీ. ఈర్ష్య ద్వేషాలను పక్కన పెట్టి. ఆప్యాయత, అనురాగాలను పెంపొందించాలని. విద్యార్థులకు హితోపదేశం చేశారు కార్యక్రమంలో జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైసీయూ విసి బెల్లం కొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, శ్రీశైలం ఆలయ దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, మాజీ జిల్లా అధ్యక్షులు శేషభూషణ్ రెడ్డి అధ్యాపకులు తదితరులు. పాల్గొన్నారు

# గుర్తు తెలియని మహిళ మృతదేహం

## ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిజామాబాద్,నవంబర్ 1 : నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం మిట్టాపూర్ శివారులో గుర్తుతెలియని మహిళ దారుణ హత్యకు గురైంది. మృతదేహానికి తల లేదు, చేతుల వేళ్లు సగం వరకు తెగి ఉన్నాయి. మహిళ మృతదేహాన్ని బాసర ప్రధాన రహదారి పక్కన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మహిళ వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహం వివస్త్రగా ఉండటంతో అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. వేరే ప్రాంతంలో చంపి ఇక్కడ పడేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని పోలీసు కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్ది మూవీలో జాన్వీ లుక్ అదుర్స్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.





# కరూర్ తొక్కిసలాట ఘటనపై స్పందించిన అజిత్..



తమిళనాడులోని కరూర్‌లో దళపతి విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ ఘటనలో 41 మంది మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన విజయ్ బాధిత కుటుంబాలను స్వయంగా కలుసుకోవాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 27న జరిగిన కరూర్ ర్యాలీలో ఊహించిన దానికంటే ఎక్కువ మంది తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ సమావేశం ద్వారా విజయ్ బాధిత కుటుంబాలకు తన మానసిక మద్దతు, సానుభూతి వ్యక్తం చేయాలని భావిస్తున్నారు. అయితే ఈ ఘటనపై ఇప్పటికీ విమర్శల వర్షం కొనసాగుతూనే ఉంది. తాజాగా ఈ ఘటనపై అజిత్ స్పందిస్తూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ ఘటనకి విజయ్‌తో పాటు ప్రతి ఒక్కరు బాధ్యులేనని అజిత్ స్పష్టం చేశారు. మీడియాతో పాటు ఫ్యాన్స్, ఇతర వర్గాలు కూడా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు. కరూర్ లాంటి రాజకీయ కార్యకలాపాలని పూర్తిగా నివారించాలంటూ అజిత్ పేర్కొన్నారు. ఒక వ్యక్తి వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని నేను అనడం లేదు. కాని ఆ రోజు జరిగిన ఘటన తమిళనాట అన్నింటిని మార్చేసింది. కరూర్ ఘటనకి విజయ్‌తో పాటు మన తప్పు కూడా ఉంది. అందరం బాధ్యత వహించాల్సిందే. క్రికెట్ మ్యాచ్ చూడడానికి వేల మంది వెళుతూ ఉంటారు. కాని వారందరు సురక్షితంగానే ఇంటికి తిరిగి వస్తారు కదా. సినీ స్టార్స్‌కి సంబంధించిన సభల్లో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. వీటిపై మీడియా మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. సినిమా థియేటర్‌కి వెళ్లిన అలానే జరుగుతుంది. ఇండస్ట్రీ చుట్టూ ఇలాంటి విషాదాలు నెలకొనడం వలన పరిశ్రమకి చెడ్డ పేరు వస్తుందని అజిత్ ఇంగ్లీష్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ప్రస్తుతం అజిత్ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# కథ పాతదే అయినా..జాతర కొత్తది

## అభిమానులకు రవితేజ మాస్ జాతర





ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు? ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ. కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.., ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.

# బిగ్ బాస్ తెలుగు 9లో మరో ట్విస్ట్ ..



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం ప్రసారమైన ఎపిసోడ్‌లో భావో ద్వేగాలతో పాటు హౌస్‌లో సరికొత్త మార్పులు చోటుచేసుకున్నాయి. 54వ రోజు జరిగిన కెప్టెన్సీ కంటెండర్ టాస్క్ చాలా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఇదే సమయంలో హౌస్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన దమ్ము శ్రీజ మరోసారి ఎలిమినేట్ అయ్యారు. ప్రేక్షకుల ఓటింగ్ ప్రకారం భరణికి హౌస్‌లో పర్మనెంట్ కంటెస్టెంట్‌గా కొనసాగే అవకాశం లభించింది. దీంతో శ్రీజ మరోసారి బయటకు వెళ్లగా, ఇంటి సభ్యులు ఆమెకు ఎమోషనల్‌గా సెండాఫ్ ఇచ్చారు. ముఖ్యంగా కళ్యాణ్.. శ్రీజ వెళ్లిపోతుండడంతో కన్నీళ్లు పెట్టుకున్నాడు. శ్రీజ ఎలిమినేషన్ తర్వాత బిగ్ బాస్.. భరణికి ఒక ముఖ్యమైన బాధ్యత అప్పగించారు. అది కెప్టెన్సీ కంటెండర్లను ఎంపిక చేయడం. ఈ క్రమంలో భరణి తనతో పాటు సాయి, తనూజ, దివ్య, నిఖిల్‌లని కెప్టెన్సీ రేసులో నిలిపాడు. బిగ్ బాస్ "డీజే కెప్టెన్" అనే టాస్క్ ఇచ్చారు. ఇందులో కంటెండర్లు ఒక్కొక్కరుగా స్టేజ్‌పైకి వెళ్లి డ్యాన్స్ చేయాలి. ఆ కంటెండర్‌కు సపోర్ట్ చేయాలనుకునే సభ్యులు మరో స్టేజ్‌పై డ్యాన్స్ చేయాలి. మ్యూజిక్ ఆగే సమయానికి ఎంతమంది సపోర్ట్‌గా ఉన్నారో ఆధారంగా విజేతను నిర్ణయించారు. ఈ టాస్క్‌లో తనూజకు 8 మంది సభ్యులు సపోర్ట్ చేయగా, ఆమె తర్వాతి స్థానంలో దివ్య నిలిచింది. భరణి తన టర్న్ రాకముందు మాధురిని బతిమాలుతూ "నాకు సపోర్ట్ చేయడంలో నీకు ఏమైనా ఇబ్బంది ఉందా? మన మధ్య ఏమైనా గొడవలు ఉన్నాయా?" అని అడిగాడు. చివరికి మాధురి భరణి కోసం డ్యాన్స్ చేసి సపోర్ట్ చేసింది. టాప్ 2లో తనూజ, దివ్య నిలవగా, ఫైనల్ రౌండ్‌లో బిగ్ బాస్ నిర్ణయ ప్రకారం దివ్య కొత్త కెప్టెన్‌గా ఎంపికయ్యారు. తనూజ కంటే ఎక్కువమంది సభ్యులు దివ్యకు మద్దతు ఇవ్వడంతో ఆమె విజయం సాధించింది. భరణి మాత్రం తనూజ, దివ్య ఇద్దరికీ సపోర్ట్ చేయకుండా న్యూట్రల్‌గా ఉన్నాడు, ఎందుకంటే ఇద్దరితోనూ అతనికి మంచి బాండింగ్ ఉంది. కెప్టెన్సీ అవకాశం చేజారడంతో తనూజ వెక్కి వెక్కి ఏడ్చింది. భరణి సపోర్ట్ చేయకపో వడంపై తీవ్రంగా బాధపడింది. తాను హౌస్‌లో ఒంటరిదాన్ని, ఎవరూ సపోర్ట్ చేయడంలేదని కన్నీళ్లు పెట్టుకుంది. ఇదే సమయంలో మాధురి కూడా "తనూజ కోసం గతంలో లబ్ది పొందిన వాళ్లు కూడా ఈసారి ఆమెకు సపోర్ట్ చేయలేదు" అని వ్యాఖ్యానించింది. ఇలా ఒకవైపు శ్రీజ ఎలిమినేషన్, మరోవైపు దివ్య కెప్టెన్సీతో హౌస్‌లో కొత్త డైనమిక్స్ రూపుదిద్దుకున్నాయి. ఇక రాబోయే ఎపిసోడ్లలో ఈ మార్పులు గేమ్‌పై ఎలా ప్రభావం చూపుతాయో చూడాలి.

# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాల నుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.

## శాస్త్రోక్తంగా రామాలయంలో కార్తీక ఏకాదశి పూజలు, కార్తిక దీపారాధన...



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 01 జిల్లాకేంద్రం లోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీక శనివారం ఏకాదశి నాడు పరమశివునికి అభిషేక పూజలు అభిషేకలు, అర్చనలు ,కార్తీక దీపరాధన , విష్ణు సహస్ర పారాయణ పఠనం భక్తులచే నిర్వహిం చినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో ప్రతిరోజు విశిష్ట పూజలున చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు తులసి దామోదర కళ్యాణం సాయంత్రం ఏడు గంట లకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు తులసి మరియు బిల్వ వృక్షాలకు పూజలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యపు రెడ్డి,రమాదేవి, శారద శ్రీనివాసులు, అర్థం రవీందర్, స్వామి, కరుణశ్రీ, స్వామి,పాండు, పుల్లయ్య,సుజాత, రాజు,యాదమ్మ చెన్నయ్య ,విజయ్ కుమార్, గొల్ల రాములు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 01: బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శనివారం ఏకాదశి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 కుటుంబాల భక్తులు సామూహికంగా వ్రతాలు చేశారని, శ్రీ సత్యనారాయణ స్వామి కథవిన్న,పూజించిన,విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కు తుందన్నారు.భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అనీ అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో సత్యనారాయణ స్వామి వ్రతాలు, వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు భక్తులకు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో,అర్చకులు జయంత్,చక్రపాణి, ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్ ,పురుషోత్తం, ఎస్. బాబయ్య ,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



జన్నారం, నవంబర్ 01 (విజన్ అంధ్ర) : బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరా మర్శించారు. జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన చేటుపెల్లి గంగయ్య చిన్న కోడలు మానసిక స్థితి బాగోలేక ఆమె 9 నెలల కుమార్తెతో సహా ఇంటి సమీపంలో ఉన్న వ్యవసాయ బావి లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలి సిందే. ఈ సందర్భంగా శనివారం రోజున ఖానాపూ ర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధి త కుటుంబ నివాసానికి వెళ్లి గంగయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజా ఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ ఛైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ, సయ్య ద్ ఫసిఉల్లా, అల్లం రవి, అల్లం వెంకటరాజం, నందునాయక్, సుధాకర్ నాయక్, మచ్చ శంకరయ్య, ధుమల్ల రమేష్, ప్రవీణ్, అబ్దుల్ ముజ్జు, తదితరులు ఉన్నారు.

## పంట నష్టాన్ని అంచనా వేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ పర్వతగిరి మండలంలో నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యశారద



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్ 01(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలో మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో నేలవాలిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలను చింతనెక్కొండ గ్రామంలోని తుఫాన్ ప్రభావంతో నెలకొరిగిన బొప్పాయి తోట ను పరిశీలించి అనంతరం రైతులకు భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ సత్య శారద. వరంగల్ నగరంలో ఇద్దరు చనిపోయారని, పది కాజువేలు, 24 ట్రాఫిక్ పాయింట్లు దెబ్బ తిన్నాయన్నారు. ఆర్అండ్బి, పీఆర్ శాఖల సమన్వయంతో పునరుద్ధరణ పనులు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

## నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి

### కార్యదర్శి రామకృష్ణారావు

### పంట నష్టం అంచనాలను నివేదిక తయారు చేయాలి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 01(విజన్ ఆంధ్ర): మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్ణీత నమూనాలో తుఫాను నష్టం అంచనా నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ






ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి తీవ్ర నిరసన ఖమ్మంలో దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం ఆర్ సి, నవంబర్ 01( విజన్ ఆంధ్ర ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ . శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. స్థానిక ఆర్అండ్బీ గెస్ట్హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. భారత సైన్యాన్ని విమర్శిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆయన వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. భారత సైన్యం దేశ గౌరవం కోసం రాత్రింబగళ్లు కాపలా కాస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం పాకిస్తాన్ పక్షాన మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఇది కేవలం రాజకీయ తప్పు



కాదు, దేశద్రోహానికి సమానం అని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు దేశ వ్యతిరేక శక్తులకు బలం చేకూర్చేవిగా ఉన్నాయని ఆక్షేపించారు. ఇలాంటి వ్యాఖ్యలపై సీఎం వెంటనే క్షమాపణ చెప్పకపోతే భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తుందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో నల్లగట్టు ప్రవీణ్, వీరెల్లి రాజేషు, నగరికంటి వీరభద్రం, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు, మంద సరస్వతి, రజిని రెడ్డి, పమ్మి అనిత, కొణతం లక్ష్మీనారాయణ, రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, పీవీ చంద్రశేఖర్, మాధవ్, వీరభద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా



మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏకు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి సి, డి లను కేటగిరి ఏ కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### మెనూ చార్జీలు పెంచకుంటే విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 01 తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు, కనీస బీమా సౌకర్యం మరియు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా విద్య కార్యాలయం ఇన్వార్డులో ఏఐటీయూసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మారేడు శివశంకర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మధ్యాహ్న భోజనం కార్మికులకు గత పది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు చెల్లించడం లేదని, అలాగే 9,10 తరగతిలో మేనూ చార్జీలు చెల్లించకుంటే వంట కార్మికులు ఎలా పని చేస్తారని, ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క నెల వేతనం కొంచెం ఆలస్యమైన ఎన్నో ఇబ్బందులు పడి పరిస్థితులలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎలా వంట చేస్తారని మారేడు శివశంకర్ అన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన గౌరవ వేతనం 6 నెలలుగా పెండింగులో ఉందని,గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన అల్పా హారం బిల్లులు సైతం రెండు సంవత్సరాలైనా చెల్లించకపోవడం విడ్డూరమన్నారు. మేనూ చార్జీలు ప్రభుత్వం ఇస్తున్న వాటికి మార్కెట్లో లభిస్తున్న ధరలకు ఏమాత్రం సరిపోయే పరిస్థితులు లేనప్పుడు కార్మికులు




అప్పుల పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 25 రూపాయలైనా చెల్లించాలి లేదంటే సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికులకు సమస్యలను పరిష్కరించి, కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను మేనిచార్జిలను తక్షణమే చెల్లించాలని మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులం సమస్యలను పరిష్కరించకుంటే నవంబర్ 12 వ తారీఖున రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దంగట్ల వెంకటస్వామి, ఏఐటియుసి జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాసులు, సంగం కుమార్, గోర్ల సత్యం, సంఘం కృష్ణ,,చంద్రయ్య,చిన్నయ్య,కార్మికులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఐటిడిఎ పరిధిలో మైండ్స్పార్క్ స్కూళ్ల వర్క్షాప్ విజయవంతం

ఉట్నూర్ ,నవంబర్ 01, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైండ్స్పార్క్ కార్యక్రమం భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఎ పరిధిలోని పాఠశాలల వార్షిక వర్క్షాప్ ఆగస్టు 29న ఉట్నూర్లోని కెబి కంప్లెక్స్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 36 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఐసీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైపు నుండి ఏసీఎంఓ జగన్ మరియు డీటిడిఓ పాల్గొని పాఠశాలలలో మైండ్స్పార్క్ ప్రోగ్రామ్ అమలు, టైమ్టేబుల్ సక్రమంగా నిర్వహణ, ఇంటర్నెట్ సమస్యలను త్వరగా పరిష్కరించుకోవడం వంటి అంశాలపై ముఖ్యమైన సూచనలు అందించారు. ప్రిన్సిపాళ్లు తమ పాఠశాలల్లో మైండ్స్పార్క్ వలన విద్యార్థులలో జరిగిన సానుకూల మార్పులను పంచుకున్నారు. విద్యార్థులు ఇప్పుడు చదువుపై మరింత ఆసక్తి చూపుతున్నారని, ఈ ప్రోగ్రామ్ వలన బోధన సులభంగా మారిందని తెలిపారు. ఈ వర్క్షాప్ను ఈఐ మైండ్స్పార్క్ టీమ్ నుండి పార్థసారథి మరియు శివప్రసాద్ నట్టే సమర్థంగా నిర్వహించారు. వర్క్షాప్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు, ఐసీటీ ఉపాధ్యాయులు మైండ్స్పార్క్ వాడకంపై తాము ఎదుర్కొంటున్న అనుభవాలను పంచుకున్నారు. మొత్తం మీద ఈ వర్క్షాప్ మైండ్స్పార్క్ కార్యక్రమం పాఠశాలల్లో మరింత ఫలప్రదంగా కొనసాగేందుకు దోహదపడిందని అధికారులు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

### - ఆలయ కమిటీ ప్రతిరోజు మధ్యాహ్నం ప్రతి స్వామికి అన్నదానం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్01 జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మాల స్వీకరణ చేస్తున్న ప్రతి స్వామికి దేవాలయ కమిటీ నుండి ఈరోజు నుంచి జనవరి మాసం వరకు నిత్యం అన్నదానం ఉండునని ఆలయ కమిటీ తెలిపారు, ఈ సందర్భంగా అధ్యక్షులు పసుపుల సుందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆలయ కమిటీ నుండి ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ అన్నదాన కార్యక్రమానికి తోడ్పడుతున్న దాతలకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని, అలాగే మరింత మంది దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎర్రబెల్లి




వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్01(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలో పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో నీట మునిగిన పంటలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లనే ఇంత నష్టం జరిగిందని, అదే సమయానికి నీళ్లు, యూరియా ఇచ్చి, కొనుగోలు సెంటర్ల ఏర్పాట్లు పూర్తి చేస్తే ఇంత నష్టం ఉండేది కాదని విమర్శించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా నెట్టెం వారి రిసెప్షన్ మహోత్సవం




అనంతపురం టౌన్ నవంబర్ 1(విజన్ ఆంధ్ర): ప్రముఖ వ్యాపారి నెట్టెం పప్పూరు రమణ ఏకైక కుమార్తె నెట్టెం పర్ణిత, చేతన్ ల వివాహ రిసెప్షన్ మహోత్సవం శనివారం అనంతపురం నగరంలోని బళ్లారి రహదారిలో ఉన్న ముంటిమడుగు కేశవరెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ మహోత్సవానికి కుటుంబ సభ్యులు వివిధ రాజకీయ నాయకుల ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులతో కళ్యాణ మండపం ఒక పండుగ వాతావరణం నెలకొంది. సందర్భంగా నూతన వధూవరులను నెట్టెం పప్పూరు రమణ దంపతులు కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవానికి వచ్చిన అతిథులకు నెట్టెం పప్పూరు రమణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వివిధ రకాల వంటలతో భారీ ఎత్తున విందును ఏర్పాటు చేశారు.

## ముస్లిం మహిళ వేధింపుల నుంచి తమని కాపాడండి



హైదరాబాద్ అక్టోబర్ 2025, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : తాము గత 40 సంవత్సరాలుగా విక్రమ్ ఎలక్ట్రికల్స్ షాపును ట్రూప్ బజార్లో ముస్లిం ఓనర్ల ఒప్పందంతో రెండు మడిగిలలో కొనసాగిస్తున్నామని కపిల్ కుమార్ జైన్ తెలిపారు. శుక్రవారంనాడు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కపిల్ కుమార్ జైన్ పూర్తి వివరాలు వెల్లడించారు. రెండు మడిగిలకు 10 వేలు, 10 వేలు చొప్పున మొత్తం 20 వేలు నెల నెలా కిరాయి చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు. మడిగిలలో పాత ఓనర్ ఇటీవల చనిపోయారని, ఓనర్ తాలూకా ఒక ముస్లిం మహిళ వచ్చి కిరాయికి ఉంటున్న తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమ మడిగి ముందు మురుగునీరు తీసుకువచ్చి పోస్తున్నారని, బూతులు తిడుతూ దౌర్జన్యాలకు, ఆగత్యాలు చేస్తున్నారని కపిల్ కుమార్ జైన్ తెలిపారు. తమను ఇబ్బందులకు గురిచేస్తున్న ముస్లిం మహిళ ఆగడాలు తట్టుకోలేక అబిడ్స్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టామని పోలీసులు కూడా ఇంతవరకు ఎలాంటి చెర్య తీసుకోలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు తగు చర్యలు తీసుకొని ఆ ముస్లిం మహిళ నుంచి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని కపిల్ కుమార్ జైన్ కోరారు. ఈ సంధర్భంగా శుక్రవారంనాడు ఎస్సీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు రాములుకు వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు ఈ కేసు విషయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు రాములు తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.